




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:242 ఆదివారం ,26-10-2025 పేజీలు : 8 వెల: 3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


### 'మొంథా' తుఫాన్ వస్తోంది...

# అప్రమత్తంగా ఉండండి

- ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదు
- ముందస్తు జాగ్రత్త చర్యలతో తక్షణం సన్నద్ధమవ్వండి
- అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలి
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌తో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

**అమరావతి, అక్టోబర్ 25: లక్ష్యం న్యూస్:**

రాష్ట్రానికి 'మొంథా' తుఫాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మొంథా' తుఫాన్ రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని... 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని... తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలన్నారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుఫాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# బీఎంసీ ఎన్నికలపై బీజేపీ కసరత్తు..

### 150 సీట్లలో పోటీ యోచన

**(ముంబై నుంచి)**



త్వరలో జరగనున్న ప్రతిష్టాత్మక బ్రిహాన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై బీజేపీ కసరత్తు . మహాయుతి కూటమి లో భాగంగా 140 నుంచి 150 సీట్లలో పోటీ చేయాలని కమలనాథుల ఆలోచనగా ఉంది. బీజేపీ భాగస్వామ్య పార్టీ అయిన ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 70 నుంచి 80 సీట్లలో పోటీ చేసే అవకాశాలున్నాయి. శివసేన (యూబీటీ), కాంగ్రెస్, ఎన్‌సీపీ (శరద్ పవార్)తో కూడిన 'మహా వికాస్ అఘాడి'లో అంతర్గత విభేదాలున్నాయని, దీనిని అవకాశంగా మలుచుకుని ఎంవీఏకు సంప్రదాయంగా పట్టున్న ప్రాంతాల్లో పాగా వేయాలని బీజేపీ ఆలోచనగా ఉంది. ఇందుకు అనుగుణంగా బూత్ మేనేజిమెంట్, ఓటర్లను నేరుగా కలుసుకోవడం, స్థానిక సమస్యలపై ముంబై బీజేపీ యూనిట్ దృష్టి సారించింది. కూటమి భాగస్వామ్య నేతలు ఐకమత్యంగా ఉండాలని, ఎలాంటి ప్రకటనలు చేయకుండా సంయమనం పాటించాలని, అంతర్గత విభేదాలకు తావీయరాదని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మహాయుతి కూటమి నేతలకు విజ్ఞప్తి చేశారు

# ప్రవాసాంధ్ర భరోసా బీమా..




**విజయవాడ, లక్ష్యం న్యూస్:**

ప్రవాసాంధ్రుల సంక్షేమం అభివృద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్టీ సొసైటీ ద్వారా ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని అంది స్తోంది. ఈ పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ లో ప్రారంభించారు. ఈ పథకం ద్వారా విదేశాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు లబ్ధి పొందవచ్చు. ఉద్యోగులు, వలస కార్మికులు మరియు విద్యార్థుల కొరకు ఈ పథకం ప్రవేశపెట్టబడింది. బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వల్ల మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలనిముఖ్యమంత్రిఆకాంక్షిస్తున్నారు. ఈ పథకంలో నమోదు చేసుకోవడానికి https://apn-rts.ap.gov.in/insurance వెబ్ సైట్ ను సందర్శించగలరు.

# తక్షణమే పనులు ప్రారంభించాలి



**హైదరాబాద్ లక్ష్యం న్యూస్:**

తెలంగాణలోని పురపాలక సంఘాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ. 2,780 కోట్లను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో మొత్తం 2,432 పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో, మంజూరైన పనులకు సంబంధించి తక్షణమే టెండర్ల ప్రక్రియను ప్రారంభించి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, సమీప గ్రామాలను విలీనం చేసుకున్న పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టమైన సూచనలు చేశారు.'తెలంగాణ రైజింగ్ విజన్ 2027'లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర పట్టణాలను కూడా 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిధుల కేటాయింపు జరిగిందని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు మరింత ఊపందుకోనున్నాయి.

### 2047 నాటికి దేశంలో

# 350 విమానాశ్రయాలే లక్ష్యం

**(న్యూ ఢిల్లీ నుంచి)**



"గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మించాం. ఈ విషయంలో మేం నిపుణులమయ్యాం. మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి, మేం అక్కడ అత్యాధునిక విమానాశ్రయాన్ని నిర్మిస్తాం" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ఆయన ప్రారంభించారు. కాగా, విస్తరణ పనుల కోసం ఏప్రిల్ 2025 నుంచి మూసివేసిన ఈ టెర్మినల్, ఆదివారం తిరిగి కార్యకలాపాలు ప్రారంభించనుంది.ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, భారత విమానయాన రంగంలో రాబోయే రోజుల్లో భారీ విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 164 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయని, రానున్న రెండు దశాబ్దాల్లో మరో 200 ఎయిర్‌పోర్ట్‌లను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని మంత్రి వివరించారు. "విమానాశ్రయాలను నిర్మించడం ఇప్పుడు పెద్ద సవాల్ కాదు, భారత్‌కు మరిన్ని విమానాలను తీసుకురావడం ఎలా అనేదే అసలైన సవాల్" అని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా మార్చే బృహత్తర ప్రణాళికలో టెర్మినల్ 2 ఆధునికీకరణ ఒక కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు.ఢిల్లీ విమానాశ్రయంపై ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో, దీని సామర్థ్యాన్ని 120 మిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. టెర్మినల్ 2 విస్తరణతో సుమారు 15 మిలియన్ల సీట్ల సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక '100 మిలియన్ ప్లస్' క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం ఆరు విమానాశ్రయాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. AI-171 విమాన ప్రమాదంపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, దీనిపై 'సమగ్ర దర్యాప్తు' జరుగుతోందని, దానికి కచ్చితమైన కాలపరిమితి చెప్పలేమని అన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేస్తోందని వివరించారు. ఇదే సమయంలో, ప్రమాదానికి గురైన విమానం బ్లాక్ బాక్స్‌ను తొలిసారిగా భారత్‌లోనే డీకోడ్ చేశామని, ఇది దేశీయంగా సాధించిన ఒక పెద్ద సాంకేతిక విజయమని ఆయన వెల్లడించారు.

# రూ.4.9 కోట్ల బ్యాంకు ఫ్రాడ్ కేసు

**హైదరాబాద్ లక్ష్యం న్యూస్:**

హైదరాబాద్‌లోని కార్పొరేషన్ బ్యాంకులో సుమారు రూ. 4.9 కోట్ల మోసానికి సంబంధించిన కేసులో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. బ్యాంకు మాజీ సీనియర్ మేనేజర్‌తో సహా ఏడుగురిని దోషులుగా నిర్ధారించి, వారికి జైలు శిక్ష విధించింది. ఈ విషయాన్ని సీబీఐ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.వివరాల్లోకి వెళితే... కార్పొరేషన్ బ్యాంక్ బంజారాహిల్స్ బ్రాంచ్‌లో అప్పటి సీనియర్ మేనేజర్‌గా పనిచేసిన టి. చంద్రకాంత్‌కు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధించారు. ఈ కేసులో రుణాలు పొందిన ప్రైవేటు వ్యక్తులైన వి.ఎన్.ఎస్.సి. బోస్, వి. రాజశ్రీ, కొండా శేఖర్ రెడ్డి, ఎన్.వి.పి. నంద కిశోర్, హెచ్. రాజశేఖర్ రెడ్డిలకు ఏడాది చొప్పున కఠిన కారాగార శిక్ష, రూ.55,000 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది.నకిలీ, కల్పిత పత్రాల ఆధారంగా రూ.4.9 కోట్ల విలువైన గృహ రుణాలను మంజూరు చేసి బ్యాంకును మోసం చేశారన్న ఆరోపణలపై సీబీఐ 2004 సెప్టెంబర్ 29న చంద్రకాంత్‌తో సహా 16 మందిపై కేసు నమోదు చేసింది. లోతైన విచారణ జరిపిన సీబీఐ, 2007 మార్చి 30న చంద్రకాంత్‌తో పాటు మరో 11 మందిపై ఛార్జిషీట్ దాఖలు చేసింది.నిందితులందరూ కుమ్మక్కై, బ్యాంకింగ్ నిబంధనలను ఉల్లంఘించి, తమ అధికారిక హోదాలను దుర్వినియోగం చేస్తూ తప్పుడు పత్రాలతో రుణాలు పొంది బ్యాంకుకు నష్టం కలిగించారని విచారణలో తేలింది. రెండు దశాబ్దాలకు పైగా సాగిన సుదీర్ఘ విచారణ అనంతరం, హైదరాబాద్‌లోని సీబీఐ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి 2025 అక్టోబర్ 24న తీర్పు వెలువరించి ఏడుగురిని దోషులుగా తేల్చారు.ఇదిలా ఉండగా, ఘజియాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు కూడా అక్టోబర్ 18న మరో బ్యాంకు మోసం కేసులో తీర్పు ఇచ్చింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నోయిడా ఎస్-ఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ మనోజ్ శ్రీవాస్తవకు నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.30,000 జరిమానా విధించింది. 2007-09 మధ్యకాలంలో తన పదవిని దుర్వినియోగం చేసి బ్యాంకుకు నష్టం కలిగించారనే ఆరోపణలపై 2010లో ఆయనపై కేసు నమోదైంది.

# పిల్లలలో దృష్టిదోషాలను చిన్నతనంలోనే గుర్తిస్తే నివారించొచ్చు




- **నేటి బాలలే రేపటి పౌరులు.. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉంది**
- **కూటమి ప్రభుత్వం దృష్టిలో రాష్ట్ర భవిష్యత్తు అంటే మన పిల్లలు ఉజ్వల భవిష్యత్తే**
- **సానా సతీష్ బాబు ఫౌండేషన్ - ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో "చిన్నారి నేత్రాలు - సంరక్షణ" సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం-రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

**సానా సతీష్ బాబు ఫౌండేషన్ - ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత కంటివైద్య పరీక్షలు మరియు కళ్ళజోళ్లు పంపిణీలో కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు**

**ఏలూరు, అక్టోబరు 25: లక్ష్యం న్యూస్:**

స్థానిక ఆర్ఆర్ పేట శ్రీమతి ఈదర సుబ్బమ్మాదేవి నగర పాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం సానా సతీష్ బాబు ఫౌండేషన్ - ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో "చిన్నారి నేత్రాలు - సంరక్షణ" సేవాకార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ముఖ్యఅతిథులుగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించి, విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలను స్వయంగా పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పిల్లల్లో దృష్టి దోషాలను చిన్నతనంలోనే గుర్తిస్తే వెంటనే నివారించవచ్చని అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతీ ఇంటిలోనూ స్మార్ట్ ఫోన్లు వాడకం ఎక్కువైందని, ఇంట్లో చిన్నపిల్లలకు వారి తల్లితండ్రులు స్మార్ట్ ఫోన్లు అందుబాటులో ఉంచడంతో వాటితో పిల్లలు ఎక్కువసేపు గడుపుతున్నారని, దీనివల్ల వారిలో దృష్టి దోషాలు వచ్చే అవకాశం ఉందన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, వారి ఆరోగ్య పరిరక్షణ తల్లితండ్రులు బాధ్యతన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల్లోని అనారోగ్య లక్షణాలను చిన్నతనంలోనే గుర్తించి, చికిత్స అందిస్తే వాటిని నివారించి వారికి ఉజ్జ్వల భవిష్యత్తు కల్పించిన వారవుతారన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యకు అత్యంత ప్రాధాన్యనతను ఇస్తున్నదని , ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా ఇటీవల మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందికి పైగా ఉపాధ్యాయులను నియమించిందన్నారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించి, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఆయా సబ్జెక్టులపై అవగాహన పెంచుతున్నామన్నారు. వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్యపరిస్థితి, వారి అవసరాలు, తదితరాలను తెలుసుకుని వాటిని కల్పించడం జరిగిందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, గార్డెనింగు, పరిసరాలు పరిశుభ్రత, వంటి పాఠ్యేతర కార్యకలాపాలు పట్ల ఆసక్తి కలిగించాలన్నారు.ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ఆయన స్ఫూర్తితో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఏలూరు జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు కంటి వైద్య పరీక్షలు, కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆత్మనిర్భర్ భారత్‌కు మూడు స్తంభాలు

### - స్వదేశీ, స్వభాషా, స్వభూష"




- ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా స్వదేశీ ఉత్పత్తులు దేశీయంగా తయారు చేయడానికి మనం అందరం ప్రోత్సహించి వికసిత్ భారత్ సాధనలో పునరంకితం అవుదాం
- ఆం.ప్ర రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్

# తెలంగాణకు భారీ వర్ష సూచన...

**హైదరాబాద్ లక్ష్యం న్యూస్:**


తెలంగాణ రాష్ట్రంలో రాబోయే 5 రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వివిద జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదయ్యే సూచనలున్నాయని తెలిపింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేసింది.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, అక్టోబర్ 25న శనివారం నాడు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. అక్టోబర్ 26న ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి.అక్టోబర్ 27 నుంచి వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. అక్టోబర్ 28, 29 తేదీల్లో పెద్దపల్లి, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్‌తో పాటు పలు ఉమ్మడి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈదురు గాలులతో కూడిన వర్షాలు రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో నమోదవుతాయని పేర్కొంది. అక్టోబర్ 30 తర్వాత వర్షాల తీవ్రత క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపింది.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రైతులు, ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, పాత భవనాలకు దూరంగా ఉండాలని సూచించింది. జిల్లా యంత్రాంగాలు అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

# సంపాదకీయం

## అప్పు చేసి పప్పుకూడు ?
## తెలుగు రాష్ట్రాల ప్రజల స్టైల్

తెలంగాణ?ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి 11 ఏళ్లుపూర్తయింది. తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడగా, ఆంధ్రప్రదేశ్ అప్పులు, కుప్పలు లేని రాష్ట్రంగా ఏర్పడింది. ఈ రెండు రాష్ట్రాలు దేశంలో అప్పుల భారం ఎక్కువగా ఉన్న తొలి స్థానాల్లో నిలిచాయి.ఏది కావాలన్నా ముందు అప్పు చేసెయ్ అన్నట్లుగా మారిపోయింది తెలుగు రాష్ట్రాల ప్రజల లైఫ్ స్టైల్. దేశంలోనే అత్యధికంగా అప్పులు చేస్తున్న ప్రజల్లో తెలుగు రాష్ట్రాల ప్రజల ముందున్నారు. 2020-21 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 43.7% మంది, తెలంగాణలో 37.2% మంది అప్పుల్లో ఉన్నారు. కేంద్ర గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన సర్వే లో ఈ విషయం వెల్లడి అయింది. ఏపీ 1వ స్థానం, తెలంగాణ 2వ స్థానాల్లో నిలిచాయి. అయితే, ఫైనాన్షియల్ ఇన్క్లూజన్లో ఏపీ 92.3% తో రెండో స్థానంలో, కర్ణాటక 95.9% తో మొదటి స్థానంలో ఉంది. తెలంగాణలో 86.5% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలోకి చేరారు. ఈ విధంగా, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉంది. సామాజిక వర్గాల వారీగా పరిశీలిస్తే, ఓబీసీలులో 16.6% మంది అప్పుల ఊబిలో ఉంటే, గిరిజనులులో 11% మాత్రమే అప్పుల భారం తేలిందని నివేదిక పేర్కొంది. కుటుంబం పెద్దదైనా, చిన్నదైనా అప్పుల భారం వేరుగా ఉంటుంది. చిన్న కుటుంబాలు ఎక్కువ అప్పుల భారం మోస్తున్నాయి, పెద్ద కుటుంబాలపై అప్పుల ప్రభావం తక్కువగా ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో సగటున 92.1% మంది ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలో ఉండగా, 31.8% మంది అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో పరిస్థితి తక్కువ, 80.2% మంది ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలో ఉండగా, 7.4% మందికే అప్పుల భారం ఉంది.హైదరాబాద్‌ను పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్‌కు పెద్దగా ప్రయోజనం కలగలేదు. తెలంగాణ మాత్రం హైదరాబాద్ రాజధాని కారణంగా భారీగా ఆదాయం పొందుతోంది. ఇక ఏపీ రాజధాని లేని రాష్ట్రంగానే మిగిలిపోయింది. అయితే 11 ఏళ్లలో పాలకులు రాష్ట్రాల అభివృద్ధి, సంక్షేమ పథకాల పేరుతో చేసిన అప్పులతో ఇప్పుడు రెండు రాష్ట్రా?టలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. ఇదే సమయంలో తెలుగు ప్రజలు కూడా అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్నారు. ఆర్థిక వెసులుబాటు ఉన్నా అప్పులు కూడా పెరుగుతన్నాయి. కేంద్ర గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన సర్వే ప్రకారం తెలుగు రాష్ట్రాలు దేశంలో అత్యధికంగా అప్పులు ఉన్న రాష్ట్రాలుగా మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. 2020?21 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 43.7% మంది, తెలంగాణలో 37.2% మంది అప్పుల్లో చిక్కుకున్నట్లు నివేదిక చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది.ఏపీలో 15 ఏళ్లు పూర్తి చేసిన ప్రజలలో 92.3% మంది బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానమై ఉన్నారు. ఇది కర్ణాటక (95.9%) తర్వాత రెండవ ఉత్తమ స్థాయి. అయితే కర్ణాటకలో అప్పుల శాతం కేవలం 23.2% మాత్రమే ఉంది. అంటే, బ్యాంకింగ్ చేరిక పెరగడం అప్పు భారాన్ని తగ్గించలేదని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. ఇక తెలంగాణలో 86.5% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉన్నారు. దేశంలోని ప్రధాన రాష్ట్రాలలో 14వ స్థానంలో ఉంది.దక్షిణ రాష్ట్రాల సగటు ప్రకారం 92.1% మంది జనాభా బ్యాంకింగ్ వ్యవస్థలో భాగమయ్యారు. కానీ వారిలో 31.8% మంది అప్పుల బారిన పడినవారే. అంటే ఆర్థిక చేరికతోపాటు వడ్డీ ఆధారిత జీవనశైలి బలపడుతున్న సంకేతమిది. దీని విరుద్ధంగా ఈశాన్యరాష్ట్రాల్లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. అక్కడ 80.2% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉన్నప్పటికీ, అప్పుల శాతం కేవలం 7.4% మాత్రమే.సర్వే ప్రకారం.. బ్యాంకింగ్ చేరికలో పురుషులు (89.8%) ముందంజలో ఉండగా మహిళలు (84.5%) వెనుకబడ్డారు. మతపరంగా చూస్తే హిందువులలో 88.1% ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కలిగి ఉండగా, ముస్లింలు 80.8% వద్ద ఆగిపోయారు. ఈ వ్యత్యాసం సామాజిక ఆర్థిక అవగాహనలో, ఆదాయ అవకాశాల్లో ఉన్న అసమానతలను చూపుతోంది. అప్పుల విషయంలో ఓబీసీలు (16.6%) ప్రధానంగా బరువును మోస్తుండగా, గిరిజనులు (11%) తక్కువగా ఉన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ సేవల్ని విస్తృత పరిచాయి. యాప్స్ ద్వారా లోన్లు ఇస్తున్నాయి. బజాజ్ ఫైనాన్స్ వంటి సంస్థల మార్కెట్ తెలుగు రాష్ట్రాల్లో చాలా ఎక్కువ.చాలా ఈజీగా లోన్లు ఆఫర్ చేస్తూంటారు. అందుకే ఎక్కువ మంది కట్టగలమా లేదా అన్న ఆలోచన లేకుండా అప్పులు చేస్తున్నారు. చివరికి వారిని రుణాల ఊబిలోకి దింపుతోంది. నిజానికి ఇవన్నీ బ్యాంకుల అప్పుల లెక్కలే. ప్రైవేటు అప్పుల లెక్కలు రికార్డులకు రావు. అందుకే ఈ అప్పుల కన్నా చాలా ఎక్కువగా రుణభారం ప్రజలపై ఉంటుంది. ఉత్తరాదిలో .. బ్యాంకింగ్ ఇంక్లూజన్ తక్కువ కాబట్టి అక్కడి ప్రజల అప్పులు రికార్డుల్లోకి రాలేదు. అక్కడి ప్రజలు తెలుగు రాష్ట్రాల ప్రజల కన్నా ఇంకా ఎక్కువ అప్పుల భారంలో ఉంటారని సులువుగానే అర్థం చేసుకోవచ్చు.కుటుంబ పరిమాణం ఆధారంగా చూస్తే, పెద్ద కుటుంబాల కన్నా చిన్న కుటుంబాలపై అప్పుల ఒత్తిడి ఎక్కువగా ఉంది.ఫైనాన్షియల్ ఇంక్లూజన్ వృద్ధి శుభ సూచకం అయినప్పటికీ, ఆర్థిక విద్య, పొదుపు సంస్కృతి లేకపోతే అది అప్పు భూతాన్ని తగ్గించలేదని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. ప్రభుత్వాలు, బ్యాంకులు కలిపి పొదుపు, పెట్టుబడి దిశలో అవగాహన పెంచితేనే ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది. లేకుంటే తెలుగు ప్రజల అప్పులు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

## గామీణ ప్రాంతాల్లో ఇల్లు లబ్ధిదారుల
### ఎంపికకు కేంద్రం అనుమతి



### - సీఎం చొరవతో ఏపీకి ప్రత్యేక అవకాశం
### - నవంబర్ 5 వరకు గడువు పెంపు

**పెదకాకాని, అక్టోబర్ 25. లక్ష్యం న్యూస్:**
పెదకాకాని మండలంలో పేదలకు సొంత ఇంటికల సాకారం అయ్యేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో మంచి అవకాశం వచ్చినదాని గ్రామీణ ప్రాంతంలో సొంత స్థలం ఉండి,ఆర్థికభారం తో ఇబ్బంది పడుతున్న వారికి సదవకాశం పిఎంఏవై-జి పథకం ద్వారా ఇల్లు కట్టుకోవడానికి 1 లక్షా 50 వేల రూపాయలు మంజూరు చేయబడుతుంది. పెదకాకాని మండలంలో అర్హత గల అన్ని గ్రామాలు లోని ప్రజలు అర్హులైన వారు ఉంటే గృహ నిర్మాణ శాఖ ఏఈ కార్యాలయంలో నవంబర్ 5 తేదీ కల దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అసిస్టెంట్ ఇంజనీర్ హౌసింగ్, పంచాయతి కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ లతో సమన్వయం చేసుకుంటూ సర్వే కొరకు అవసరమయ్యే పత్రాలు గురించి ( కుటుంబ వివరాలు,రేషన్ కార్డు,ఆదాయ ధృవపత్రం, మరియు ఆధార్ కార్డు, స్థలం తాలూకా డాక్యుమెంట్ కాపీ) సదరు అర్హత గల లబ్దిదారులకు తెలియజేయాలి. అలాగే . మనకు ఇచ్చిన టైం లోపు సర్వే పూర్తి చేయాలని పెదకాకాని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.

## నాగుల చవితి సందర్భంగా ఆవు పాలు పంపిణీ చేసిన కాటూరి కృష్ణయ్య

**చెరుకుపల్లి నవంబర్ 25(లక్ష్యంన్యూస్)**
పలు సేవా కార్యక్రమాల నిర్వహిస్తూ నాగుల చవితి సందర్భంగా భక్తులకు ఉచిత ఆవు పాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన కాటూరి కృష్ణయ్య, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి నాగుల చవితి రోజు పాలు ఉచితంగా పోయటం జరుగుతుందని అన్నారు నాగేంద్ర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్క కుటుంబం మీద ఉండాలని ఆ దేవుని ఆశిస్తూ ప్రతి ఒక్కరు ఈ నాగుల చవితి ని కుటుంబంతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాటూరి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు

## పిల్లలలో దృష్టిదోషాలను చిన్నతనంలోనే గుర్తిస్తే నివారించొచ్చు

(మొదటిపేజీ తరువాయి )
ఇటువంటి మహత్తర మెగా ఉచిత వైద్యశిబిరాన్ని మొదటగా ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేయడం, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో మిగతా జిల్లాలకు ఇటువంటి సదస్సులు నిర్వహించడానికి సానా సతీష్ బాబు ఫౌండేషన్ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు, సేవా సంస్థలు కార్యక్రమాలు జతకలిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు.ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు అంటే, మన పిల్లల భవిషత్తే నని అన్నారు. రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సమూల మార్పులు చేపట్టారని అన్నారు. అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గమని విద్య వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రతి యువత ఉన్నత చదువులు వైపు అడుగులు వేసి, దేశ, రాష్ట్ర భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని అన్నారు. సానా



సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఏలూరు జిల్లా ఏలూరు నియోజకవర్గంలో విద్యార్థులకు కంటి పరీక్షలు, అవసరమైన వారికి కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం చెయ్యడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు.ముందుగా పాఠశాల ప్రాంగణంలో జాతిపిత గాంధీజీ, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్, పొట్టి శ్రీరాములు, ఈదర సుబ్బమ్మ దేవి విగ్రహాలకు పూలమాలలు వేసి, మంత్రి కొలుసు పార్థసారథి, పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటలక్ష్మమ్మ, నగరపాలక కో- ఆప్షన్ సభ్యులు యస్.యం.ఆర్. పెదబాబు, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణి శివ ప్రసాదు, ఏపి యాదవ కార్పొరేషన్ డైరెక్టరు పెనుబోయిన మహేష్ కుమార్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా.ఏ.యస్.రామ్, సానా సతీష్ బాబు ఫౌండేషన్ - ఏలూరు టీమ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మనిర్భర్ భారత్‌కు మూడు స్తంభాలు - స్వదేశీ, స్వభాషా, స్వభూష"

(మొదటిపేజీ తరువాయి )
**అనంతపురము, అక్టోబర్ 25:లక్ష్యం న్యూస్:**
ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా స్వదేశీ ఉత్పత్తులు దేశీయంగా తయారు చేయడానికి మనం అందరం ప్రోత్సహించాలని, వికసిత్ భారత్ సాధనలో అందరం పునరంకితం అవుదామని ఆం.ప్ర రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.శనివారం ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురం (Central University of Andhra Pradesh)లో "ఆత్మనిర్భర్ భారత్" అంశంపై మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ గారు విశిష్ట ఉపన్యాసం ఇచ్చారు. తన ప్రసంగంలో ఆయన "ఆత్మనిర్భర్ భారత్‌కు మూడు స్తంభాలు స్వదేశీ, స్వభాషా మరియు స్వభూష" అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఈ మూడు అంశాల ప్రాధాన్యాన్ని వివరించిన ఆయన, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని, తల్లిభాషపై గర్వం కలిగి ఉండాలని, మన సంస్కృతి, వారసత్వాన్ని విలువైనదిగా భావించాలని సూచించారు.లిభారతదేశం చారిత్రాత్మకంగా స్వయం సమృద్ధి కలిగిన దేశమని, ప్రపంచంలో అతిపెద్ద ఎగుమతిదారుగా నేడు నిలిచిందని ఆయన అన్నారు. అయితే, వెయ్యి సంవత్సరాల విదేశీ పాలన తర్వాత మనం దిగుమతులపై ఆధారపడే పరిస్థితికి చేరామని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత భారత్ ప్రపంచంలోని మూడవ అగ్ర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగుతుందని ఆయన అన్నారు.
లికోవిడ్ సమయంలో భారతదేశం తన అసలైన సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపిందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం భారత్ విఫలమవుతుందని భావించిన వేళ, మనం స్వయం ఆధారంగా మాస్కులు, టెస్ట్ కిట్లు, వ్యాక్సిన్ కూడా తయారు చేశామని, కోవిడ్ ముగిసే నాటికి మన దేశ ప్రజలందరికీ వ్యాక్సిన్ అందించి, 100కు పైగా దేశాలకు %-% అందులో అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశంకి కూడా %-% వ్యాక్సిన్ పంపినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ గారు "ఆత్మనిర్భర్ భారత్"ను కేవలం సిద్ధాంతంగా కాక, ఆచరణలో చూపించారని పేర్కొన్నారు.
లిఆంధ్రప్రదేశ్‌లో కూడా కేంద్ర ప్రభుత్వం "%ఋుంవ శీట ˌశీఱఅస్త్ర దీబంఱఅవం%" నుండి "%ాజూవవఎ శీట ˌశీఱఅస్త్ర దీబంఱఅవం%" దిశగా అడుగులు వేసిందని, విశాఖపట్నంలో గూగుల్ 15 బిలియన్ డాలర్లతో %ూ×% సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల చేసిన ప్రకటన దీనికి నిదర్శనమని ఆయన అన్నారు.లిలిఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.ఏ. కోరి మాట్లాడుతూ 2047 నాటికి భారత్‌ను పూర్తిగా స్వయం సమృద్ధి కలిగిన దేశంగా తీర్చిదిద్దడమే దేశ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి, విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన గారికి విశ్వవిద్యాలయ కొత్త క్యాంపస్ వర్చువల్ ప్రారంభోత్సవం సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యా మంత్రిత్వశాఖ డైరెక్టర్లు ప్రథమ దశ నిర్మాణం %-% అకడమిక్, హాస్టల్, పరిపాలనా భవనాల వేగవంతమైన పూర్తి కోసం చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.డీన్ మరియు రిజిస్ట్రార్ (ఇన్‌చార్జ్) ఆచార్య సి. షీలారెడ్డి మంత్రివర్యులకు, ఇతర ప్రముఖులకు స్వాగతం పలికారు. "ఆత్మనిర్భర్ భారత్" దేశాన్ని అభివృద్ధి భారత్‌గా మార్చే మార్గమని ఆమె అన్నారు.లికార్యక్రమం ముగింపులో డీన్ (విద్యార్థుల సంక్షేమం) ప్రొఫెసర్ జి. రాంరెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ, మంత్రివర్యులు పేర్కొన్న మూడు స్తంభాలకు మరో స్తంభాన్ని జోడిస్తూ "స్వాభిమానమే ఆత్మనిర్భర్ భారత్‌కు నాలుగవ స్తంభం" అని అన్నారు. అనంతరం మంత్రి అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నందలి డేటా సెంటర్ తదితర విభాగాలను సందర్శించారు.లి
లిఅనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ దేశమంతా స్వదేశీ నినాదం ఆత్మ నిర్భర్ భారత్ పై భారత ప్రధాని ఇక పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం కల్పించడానికి, అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. దీని యొక్క ఆవశ్యకత పదేపదే మన భారత ప్రధాని తెలుపుతున్నారు. ఏ దేశమైన ప్రగతి సాధించాలంటే ఇతర దేశాల ఉత్పత్తులపై ఆధారపడకుండా స్వదేశీయంగా మనమే తయారు చేసుకున్న ఉత్పత్తులను, టెక్నాలజీ, ఆవిష్కరణలు ఉత్పత్తులు చేయగలిగితే మన స్వదేశీ అవసరాలు తీరడమే కాకుండా ఎగుమతులను కూడా మనం చేసే అవకాశం ఉంటుంది అన్నారు. తద్వారా దేశ సంపద పెరుగుతుంది, సుస్థిర ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుతో పాటు సంపద సృష్టి జరుగుతుంది. సంపద సృష్టి జరిగితే మౌలిక సదుపాయాల కల్పన, తద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు, పరిశ్రమలు వచ్చే అవకాశాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగం లేని భారతావని సాధ్యమవుతుందనీ, పేదరికం నిర్మూలన జరుగుతుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తీసుకున్నటువంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు, సంస్కరణలు, నిర్ణయాల వల్ల దేశ అభివృద్ధి పథంలో నడుస్తోందనీ, ప్రపంచంలో 11 వ స్థానంలో ఆర్థికంగా ఉన్న మన దేశం కొన్ని సంవత్సరాలలోనే ఆర్థిక ప్రగతి సాధించి నాలుగో స్థానానికి చేరినదనీ, 2030 నాటికి మూడవ స్థానానికి, 2047 సంవత్సరానికి మొదటి లేదా రెండవ స్థానానికి చేరుకుంటామని అనేక విదేశీ సంస్థలు, ఏజెన్సీలు అంచనాలు వేస్తున్నాయి అని తెలిపారు. మన దేశం ముందుకు అభివృద్ధి పథంలో సాగుతోందనీ, ఉత్కృష్టమైన సంస్కృతి, ఘనమైన వారసత్వ సంపద కలిగిన మన భారతదేశంలోనే ఉత్పత్తుల తయారీ చేపట్టి దిగుమతుల స్థాయి నుండి మన ఉత్పత్తులను ఎగుమతులు చేసే స్థాయికి ఎదిగినటువంటి పరిస్థితులు ఉన్నాయి అని పేర్కొన్నారు. స్వదేశీ వస్తువుల వాడకంపై ప్రచారము చేయడం వలన, అవగాహన కల్పించడం వలన వాటిని ప్రమోట్ చేయడం జరుగుతోందని ఇందులో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టి స్టార్ట్ అప్ ఇండియా, మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అలాగే వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమం ద్వారా స్వదేశీ ఉత్పత్తులు ప్రోత్సహించి స్థానికంగా ఉద్యోగ ఉపాధి కల్పించే దిశగా అనేక వినూత్న కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. మన గౌరవ ప్రధానమంత్రి స్థానిక ఉత్పత్తులను పెంచడం ద్వారా స్థానికంగా వస్తువులు తయారు చేసుకుని తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ఎగుమతుల ద్వారా సంపద సృష్టించే కార్యక్రమం జరుగుతుందనీ అన్నారు. అంతే కాకుండా స్వదేశీ నినాదంతో 111 లక్షల కోట్ల రూపాయలతో దేశంలోని మౌలిక సదుపాయాల కల్పనకు జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ హై వే నిర్మాణాలు, విమానాశ్రయాలు, పోర్టులు నిర్మించడం జరుగుతోందన్నారు. స్వదేశీ టెక్నాలజీతో మనం హెలికాప్టర్లను, స్వదేశీ విమాన ఇంజన్ల తయారీ చేసుకోగలుగుతున్నాం, అంతే కాకుండా చందమామ దక్షిణ ధృవం చేరుకుని చరిత్ర సృష్టించామని, డిఫెన్స్ పరికరాల తయారీ చేసుకోగలుగుతున్నామని, అన్ని రంగాలలో మనం అభివృద్ధి చెందుతున్నాం, తద్వారా అన్ని వర్గాల వారికి మేలు జరుగుతోంది అని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కూడా స్వదేశీ నినాదం ఎంతగానో స్వతంత్ర భారతావని సాధనకు ఒక ముఖ్య కారణమైందని, ఉత్కృష్టమైనటువంటి నిర్మాణాత్మక పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. అలాంటి స్వదేశీ ఆత్మ నిర్భర్ భారత్ కు మనం అందరం పునరంకితమై విస్తృతంగా ప్రచారం చేసి స్వదేశీ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించి స్వదేశీ వస్తువుల తయారీ చేయడంలో, దేశ ప్రగతిలో భాగస్వామ్యులు అవుదామని మంత్రి పిలుపునిచ్చారు.

## పేదలకు వైద్య విద్యను,వైద్యాన్ని దూరం చేస్తున్న చంద్రబాబు

**-మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తం**
**-మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమ పోస్టర్లు ఆవిష్కరించిన మండల కన్వీనర్ రాయపాటి..**
**-ఈ నెల 28న పట్టణంలో ప్రజా ఉద్యమ ర్యాలీ..**



ప్రజా ఉద్యమ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ రాయపాటి తదితర నాయకులు, కార్యకర్తలు..

**సత్తెనపల్లి,అక్టోబర్ 25(లక్ష్యం న్యూస్):**
సత్తెనపల్లి వైసీపీ కార్యాలయంలో ప్రజా ఉద్యమం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన సత్తెనపల్లి రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు..ఈ సందర్భంగా పురుషోత్తమరావు మాట్లాడుతూ...ఈనెల 28వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమ ర్యాలీ కార్యక్రమం నియోజకవర్గంలో నిర్వహిస్తున్నామనీ, నాడు వైసీపీ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలకు పర్మిషన్ తీసుకువచ్చి 7 మెడికల్ కాలేజీలను ప్రారంభించారనీ, 4 మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తీసుకువచ్చారనీ, 6 మెడికల్ కాలేజీలు వివిధ దశలో ఉన్నాయనీ,నేడు చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ పేదవాడికి వైద్య విద్యను, వైద్యాన్ని దూరం చేస్తున్నారనీ, ఈ ప్రైవేటీకరణను వైఎస్ఆర్సీపీ వ్యతిరేకిస్తుందనీ, ప్రైవేటీకరణ ఆపేంతవరకు పేదల తరఫున గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఆధ్వర్యంలో పోరాడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి , రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ చిలకా జయపాల్ , జడ్పీటీసీ సంకటి నాగేశ్వరమ్మ సామ్సన్ , నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు కాలవపల్లి బ్రహ్మారెడ్డి , కొర్లకుంట వెంకటేశ్వర్లు , నందిగం యలమంద , కొమెరా శివశంకర్ , నెల్లూరు వెంకట్ , బూతుపురి లక్ష్మారెడ్డి , అన్నదాత రాఘవ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ల చుట్టూ ప్రాహారిగోడలు నిర్మించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ

**పెదకాకాని, అక్టోబర్ 25. లక్ష్యం న్యూస్:**
పెదకాకాని మండలంలో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో పెదకాకాని వెనిగండ్ల నంబూరు ఉప్పలపాడు తక్కెళ్ళపాడు అనమర్లపూడి గ్రామాలలో అంగన్వాడి సెంటర్లని పరిశీలించటం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ పెదకాకాని మండలంలో చాలా గ్రామాలలో అంగన్వాడీ సెంటర్ల లలో సెంటర్ చుట్టూ ప్రహారీ గోడలు లేవని కొన్ని సెంటర్లలో రాత్రులు మందుబాబులు నానా బీభత్సం సృష్టిస్తున్నారని తాగిన ముందు బాటిళ్లు పగలగొడుతున్నారని మౌలిక వసతులు ఫ్యాన్లు లేక చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని ఫ్యాన్లు మరుగుదొడ్లు మౌలిక వసతులు



కల్పించాలని అన్నారు. అంగన్వాడి సెంటర్స్ లో చిన్నపిల్లలకు ఆహారం వండిపెట్టిన బిల్లులు నెలలు తరబడి ఇవ్వడం లేదని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్నారని.అన్ని రకాల నిత్యవసర సరుకులు ధరలు పెరిగాయని పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ కి ప్రభుత్వం నుండి వచ్చే అమ్మ ఒడి సంక్షేమపథకాలు రావటం లేదని 7000 శాలరీ తీసుకుంటున్న హెల్పర్లకు ఆన్ లైన్ లో 12000



తీసుకుంటున్నట్టు చూపిస్తున్నారని సరిచేయమని సచివాలయం ఆఫీసులు చుట్టూ తిరిగిన సమస్య పరిష్కారం కావడంలేదని దీనివలన ఎస్సీలకు 200యూనిట్లు లోపు కరెంటు బిల్లులు చెల్లించన అవసరం లేదని చట్టంలో ఉన్న ప్రతినెల కరెంటు బిల్లు చెల్లించాల్సి వస్తుందని కొన్ని గ్రామాలలో అంగన్వాడీలను రాజకీయ నాయకులు వేధిస్తున్నారని అంగన్వాడీలపై వేధింపులు మానుకోవాలని అన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

**దెందులూరు అక్టోబర్ 25 :(లక్ష్యం)**



నాగుల చవితి సందర్భంగా శనివారం మండల వ్యాప్తంగా మహిళలు నాగుల చవితి వేడుకలు ఘనంగా చేసుకున్నారు. నాగుల చవితిన పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తులు విశ్వాసం. సౌభాగ్యానికి ,సంతాన ప్రాప్తికి సర్వ పూజ చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. మహిళలు మంగళకరంగా స్నానమాచరించి పుట్టలో పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉండ్రాజవరం గ్రామంలో నూతనంగా కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వెనుక నిర్మించిన పుట్ట వద్ద మహిళలు ప్రత్యేక పూజలు గావించారు. తెల్లవారుజాము నుంచే పుట్టల వద్దకు వెళ్లి పాలు పోసి పుట్ట చుట్టూ పసుపు దారాలతో అల్లికలు వేసి కొత్త బట్టలు సమర్పించి నువ్వుల ముద్ద, చలివిడి ప్రసాదంగా అందించారు. నాగులకు పెట్టిన ప్రసాదాన్ని చిన్నపిల్లలకు బంధుమిత్రులకు పంచిపెట్టారు.

ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో పట్టణ పరిధిలోని బాబు జగజ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాలు నందు వ్యవసాయ శాఖ వారి సౌజన్యంతో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, మార్కెట్ యార్డ్ ఉప చైర్మన్ అమ్మినేని జ్వాలాప్రసాద్




## కమ్యూనిస్టు సీనియర్ నేత బొప్పూడి స్టాలిన్ బాబు కు ఘననివాళి



**గుంటూరు, అక్టోబర్ 25లక్ష్యం ప్రతినిధి:**

కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు, ఆల్ ఇండియా ఎల్ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ శ్రీ బొప్పూడి స్టాలిన్ బాబు (78) గారు శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు.ఆయన పార్థివ దేహానికి సిపిఐ నాయకులు, వామపక్ష పార్టీల ప్రతినిధులుఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగాసిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడారు "స్టాలిన్ బాబు గారు విద్యార్థి దశ నుంచే పార్టీ సిద్ధాంతాల పట్ల అచంచల విశ్వాసం కలిగి, జీవితాంతం ప్రజల కోసం కష్టపడ్డారు. కార్మికులు, ఉద్యోగులు, రైతుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమై నిలుస్తుందిఅన్నారుఆయన నిష్ఠ, వినయం, క్రమశిక్షణ నేటి తరం కమ్యూనిస్టు కార్యకర్తలకు ఆదర్శం" అని అన్నారు.సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడారు"స్టాలిన్ బాబు గారు పార్టీ పట్ల అంకితభావం కలిగిన నాయకుడు.ఉద్యమాలలోముందుండి పోరాడి ప్రజల నమ్మకాన్ని సంపాదించారు.ఆయన చూపిన మార్గం మాకు స్ఫూర్తిదాయకం" అనిముప్పాళ్ళ పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూస్టాలిన్ బాబు గారి జీవితం ఒక ఉద్యమం. సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్యం పట్ల ఆయనకున్న కట్టుబాటు ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తకు మార్గదర్శకం" అని అన్నారు.సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఇడ్లీ అధిక రేట్లు పై, LIC వర్కర్ల సమస్యలపై, విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు ఆయన ఆశయాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# ఆధార్ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు

**ఆధార్ సెంటర్లో బయోమెట్రిక్ నమోదును పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి**



**కొల్లిపర అక్టోబర్ 25 (లక్ష్యం న్యూస్)**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందాలంటే 4 సంవత్సరాల వయసు నుండి 18 సంవత్సరాలు వయసు లోపు విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరు ఆధార్ను మాండేటరీ బయోమెట్రిక్ తప్పనిసరి కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల గ్రామాలలోని సచివాలయాలను ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న సచివాలయం 2 ను ఎంపీడీవో విజయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు ఆధార్ సేవలు గురించి డిజిటల్ అసిస్టెంట్ రాజేష్ ని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. మీరు వెంట మండల విద్యాశాఖ అధికారి ఝాన్సీ లత, పంచాయతీ కార్యదర్శి అలక నంద, సి ఆర్ పి రమేష్ తదితరులు ఉన్నారు.

## వైసిపి ఎన్ని కుట్రలు పన్నిన నార్ల ఆడిటోరియం పూర్తి చేస్తాం

**గుంటూరు అక్టోబర్ 25 లక్ష్యం ప్రతినిధి**



ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతోనే నార్ల ఆడిటోరియంను పూర్తి చేస్తామని పశ్చిమ ఎమ్మెల్యే మాధవి ప్రకటించారు .పి పి విధానంపై వైసీపీ నాయకులు మాట్లాడటం సహించరాని విషయం అన్నారు .గత వైసిపి హాయంలో పీవీకే నాయుడు మార్కెట్ ,గాంధీ పార్కువంటి ప్రభుత్వ ఆస్తులను కాజేసేందుకు కుట్రపన్నిన విషయాన్ని వైసిపి నేతలు గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలు ఆగ్రహిస్తే అప్పుడు మిన్నకుండిపోయారని గుర్తు చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో నార్ల ఆడిటోరియంను నిర్మిస్తుంటే, ఆటంకాలు అడ్డంకులు సృష్టించడం వైసిపి నేతలకు తగదని ఆమె హి తవుపలికారు .ప్రజల ఇచ్చిన అధికారాన్ని, వారి సంక్షేమానికి ,అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తామని మాధవి చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటేభవిష్యత్తులో కూడా ప్రజాసేత్కారం తప్పదని అన్నారు. అలాగే వైసిపి కుట్రలను తిప్పి కొడతామని మాధవి హెచ్చరించారు.ముఖ్యంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు వంటి వారు నోరు పారేసుకోవడం ఆపాలని మాధవి హీ తావుపలికారు.శనివారం పశ్చిమ కార్యాలయంలో ఆమె మాట్లాడారు.

# రక్తదానం సమాజ సేవలో అత్యున్నతమైన పుణ్యకార్యం






పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పోలీస్ అమరవీరుల వారోత్సవాలు (2025) పురస్కరించుకొని జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కు కళా వేదిక నందు జగ్గయ్యపేట సర్కిల్ పోలీస్ విభాగం వారి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం రక్త దాన శిబిరం ను ప్రారంభించారు.అందులో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూలివిధినిర్వహణలో అమరులైన పోలీసు వీరులను ఈ సమాజం ఎప్పుడూ గుర్తుకు ఉంచుకుంటుందని తెలిపారు. వారి యొక్క అడుగుజాడల్లో నడచి వారి యొక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు, ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు, రక్తదానంతో ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం అందించడం గొప్పతనమని రక్తదానం ప్రాణదానంతో సమానమని అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మ నిస్తుందని అన్నారు. ఒక్క రక్తదానంతోనే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేయడం సాధ్య మవుతుందన్నారు. రక్తదానం చేసిన పోలీస్ అధికారులు సిబ్బంది వివిధ యువజన సంఘాలు యువకులను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డిసి వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు, మారేపల్లి శౌరి, బందారు రవి సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీసు అధికారులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఆశ్రమ పాఠశాల నాడు-నేడు నిధులులిదుర్వినియోగంపైలిచర్యలు చేపట్టండి

**పనులు చేయకుండానే లక్షల్లో డ్రా చేసి స్వాహా చేసిన హెచ్ ఎం**
**నిద్రావస్థలో విద్యాశాఖ**
**పాఠశాల నిధులు స్వాహా చేసిన**
**పట్టించుకోని వైనం అంటూ ఆరోపణలు**

**లక్ష్యం న్యూస్ మోపిదేవి( అవనిగడ్డ)**




మోపిదేవి లోని బిసి మత్స్యకారుల ఆశ్రమ పాఠశాల లో నాడులినేడు నిధులు దుర్వినియోగానికి సంబంధించి విచారణలినిర్వహించి బాధ్యులైన ప్రధానోపాధ్యాయులపై చర్యలు లితీసుకోవాల్సిందిగా మత్స్యకారుల సంఘం ప్రతినిధులు , విద్యార్థులలితల్లిదండ్రులు డిమాండ్ చేశారు. దక్షిణ భారతదేశ అగ్ని, వన్ని కులక్షత్రీయ సంఘం ఉపాధ్యక్షులు కోలా బాలాజీ వర్మ, అగ్నికుల క్షత్రియలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనమాల నాగాంజనేయులు లు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలో జరిగిన నాడు నేడు పనుల తీరును పరిశీలించారు. పాఠశాలకు సుమారుగా రూ51 లక్షలు నిధులు మంజూరు కాగా వాటిలో చేసిన పనులు లోప భోయిష్టంగా జరిగి ఉండటాన్ని వారు గమనించారు.పాఠశాలలో జరిగిన నాడునెడు పనులు ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకుండా బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు దుర్గా సాగర్ ఇష్టానుసారం చేశారని ఆరోపించారు. 26 లక్షల రూపాయలకు పైగా నిధులు డ్రా చేసినట్లు ఉండగా కేవలం 12 లక్షల రూపాయల వరకు మాత్రమే పనులు జరిగినట్లు ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నట్లు వారు తెలిపారు. పనులు చేసినట్లు డ్రా చేసిన 14 లక్షలు పనులు చేయకుండానే సంవత్సరకాలం కాలయాపన చేసి... ప్రస్తుతం బదిలీపై వెళ్లిపోయినప్పటికీ సంబంధించిన శాఖ అధికారులు ఏమి చేస్తున్నారంటూ వారు ఆరోపించారు .ఆశ్రమ పాఠశాలలో నిధులు దుర్వినియోగం చేసిన ప్రధానోపాధ్యాయులపై తక్షణమే ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి శాఖ పరిమైన చర్యలు తీసుకోవడంతోపాటు నిధులను రికవరీ చేసేలా తగు చర్యలు తీసుకోవాలంటూ వారు డిమాండ్ చేశారు .కూటమీ ప్రభుత్వంలో సైతం పాఠశాలకు మంజూరైన నిధులు స్వాహా చేసిన ఉపాధ్యాయులపై ఏడాది కాలంగా చర్యలు తీసుకోకుండా ఉండటం పై వారు అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే నిధులు రికవరీ చేసేలా కూటమి నాయకులు బాధ్యత తీసుకోవాలని లేని పక్షంలో మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామంటూ వారు విజ్ఞప్తి చేశారు.

## ధాన్యం కొనుగోలు, పంట నమోదు తప్పనిసరి- జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవత్సవ...!

**కొల్లిపర అక్టోబర్ 25 (లక్ష్యం న్యూస్)**



మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై రైతులతో ఇంట్రాక్ట్ అయ్యారు జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవత్సవ కొల్లిపర కు విచ్చేసి స్థానిక ఆర్ బి కే లో రైతులను కలిసి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు గత ఏడాది ఎదుర్కొన్న సమస్యలను, ఇబ్బందులను జె సి దృష్టికి తీసుకువెళ్లారు. గత సంవత్సరం తార్పలిన్ పట్టాలు లేక రైతులు పడిన ఇబ్బందులు గురించి భారతీయ కిసాన్ సంఘ సభ్యులు కొండ కిషోర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సంభవించినప్పుడు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. అలాగే గత ఏడాది ట్రాన్స్పోర్ట్ , గోతాలు గురించి ఎదుర్కొన్న సమస్యలు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ట్రాన్స్పోర్ట్ , గన్ని బ్యాగుల విషయంలో గాని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. రైతులందరూ తప్పనిసరిగా ఈ-క్రాప్ చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తో పాటు తహసిల్దార్ జి సిద్ధార్థ, A O శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లయర్స్ D M తులసి, GDCMS జిల్లా మేనేజర్ హరి గోపాల్, స్థానిక RBK అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన నవులూరు పుట్ట తోట...

**మంగళగిరి అక్టోబర్ 25 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**





నవులూరు శ్రీ నాగేంద్రస్వామి వారి పుట్ట తోట క్షేత్రంలో నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం శ్రీ స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు స్వామివారికి భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం నిర్వహించి, టెంకాయలు కొట్టి, పుట్టలో పాలు పోసి చలిమిడి, వడపప్పు, చిమ్మిరి, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. నాగుల చవితి పర్వదినాన సర్వదేవతలు శ్రీ నాగేంద్రునికి సర్వశక్తులను సమర్పించిన రోజు అని, ఈ రోజున స్వామివారి దర్శనంతో సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. మంగళగిరి పట్టణ పరిసర ప్రాంతాలతో పాటు విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో దేవాలయం ప్రాంగణము, పరిసర ప్రాంతం భక్తులతో పోటెత్తింది. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా దేవస్థానం నిర్వాహకులు క్యూ లైన్ లు, త్రాగునీరు, టెంట్లు, ఆలయం ప్రాంతంలో వర్షం కారణంగా బురద లేకుండా కంకర పోసి తగిన ఏర్పాట్లు చేశారు. శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి సేవా సమితికి చెందిన 30 మంది మహిళా వాలంటీర్స్ భక్తులకు సేవలు అందించారు. ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా రూరల్ పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కాసు రామకృష్ణారెడ్డి, శ్రీమతి రత్నకుమారి దంపతులు, శ్రీమతి ధనలక్ష్మి పర్యవేక్షించారు.

## మరుగుజ్జుతనం ఉన్న వ్యక్తులు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందాలి

**దెందులూరు ,అక్టోబర్ 25:( లక్ష్యం)**





అంతర్జాతీయ మరగుజ్జు అవగాహన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏలూరు దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ & టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు శనివారం ప్రైమరీ హెల్త్ సెంటర్ పోతునూరు నందు అంతర్జాతీయ మరగుజ్జు అవగాహన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 25న ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ మరగుజ్జు అవగాహన దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం: చిన్నతనపు పెరుగుదల గురించి అవగాహన పెంచడం, మరగుజ్జుతనం ఉన్న వ్యక్తులను ఆదరించడం, వారిని ప్రోత్సహించడం మరియు సమాజంలో వారి పట్ల ఉన్న అపోహలను తొలగించడం. మరగుజ్జుతనం అనేది కేవలం ఒక వైద్యపరమైన పరిస్థితి మాత్రమే, అది అనారోగ్యం కాదని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని" ఆయన వివరించారు. ఈ పరిస్థితి సాధారణంగా ఎముక పెరుగుదల రుగ్మత అయిన అకోండ్రోప్లాసియా వలన సంభవిస్తుందని తెలియజేశారు.అనంతరం సంస్థ కో-ఆర్డినేటర్ డి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ "మరగుజ్జు ఉద్యమకారుడు, ప్రముఖ అమెరికన్ నటుడు బిల్లీ బార్టీ పుట్టినరోజును గౌరవిస్తూ ఈ రోజును అంతర్జాతీయ మరగుజ్జు అవగాహన దినోత్సవంగా ఎంచుకున్నారని తెలిపారు. ఈ దినోత్సవం ద్వారా సమాజానికి ముఖ్యంగా తెలియజేయాల్సిన సందేశం ఏమిటంటే, మరగుజ్జుతనం ఉన్నవారు ఎత్తులో చిన్నగా ఉన్నప్పటికీ, వారి సామర్థ్యాలు, ఆశలు మరియు కలలు మాత్రం చాలా పెద్దవి. వారికి మన మద్దతు మరియు ప్రోత్సాహం ఎంతో అవసరం. మరగుజ్జుతనం ఉన్న వ్యక్తులు కూడా అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందాలని, వారిని వివక్ష లేకుండా ఆమోదించాలని" ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు జీ.ఎన్.ఎమ్. నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ములకలూరు గ్రామంలో సర్వే నెంబర్ 445 లో ఎస్సీలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## ఎమ్మార్పీఎస్ఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ

**నరసరావుపేట అక్టోబర్ 25 (లక్ష్యం న్యూస్)::** పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టరేట్లో జరిగిన ప్రజా పరిష్కార వేదిక నందు జిల్లా కలెక్టర్ కి ఎమ్మార్పీఎస్ఎస్ కమిటీ ద్వారా వినతిపత్రం ఇవ్వటం జరిగినది వెంటనే స్పందించిన కలెక్టర్ మీ సమస్యకు త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది పల్నాడు జిల్లా కలెక్టర్ కి ఉద్యమ నమస్కారాలు. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ అప్పట్లో కలెక్టర్ శివ శంకర ఇళ్ల స్థలాలు కేటాయించాలని నరసరావుపేట తాసిల్దార్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగినది ఎలక్షన్ కోడ్ వలన ఆగిపోవడం జరిగినది. తిరిగి ex కలెక్టర్ పి. అరుణ్ బాబు కూడా నరసరావుపేట తాసిల్దార్ వేణుగోపాలరావు కి ములకలూరు ఎస్సీలకు స్థలాలు కేటాయించాలని కోరడం జరిగినది కానీ నరసరావుపేట తాసిల్దార్ ఇద్దరు కలెక్టర్ లకి చెప్పిన వారి మాటను బేఖాతారు చేసిన తాసిల్దార్. ఎమ్మార్పీఎస్ఎస్ తరపున మేము ఒకటే చెబుతున్నాము ములకలూరు గ్రామంలో చుట్టూ వెంచరు మధ్యలో ఎస్సీలకు ఇళ్ళ ఇవ్వడం ఇష్టం లేకనా వెంచర్ లోకి మాల మాదిగలు వస్తే అగ్రకులస్తులకు ఇబ్బందులు ఎదురవుతాయని నరసరావుపేట తాసిల్దార్ గారు వేణుగోపాలరావు ఆలోచిస్తున్నాడేమోనని ఈ సభ మొహంగా మేము చెబుతున్నాము కుల వివేక్షత లేకపోతే ఇద్దరు కలెక్టర్ చెప్పినా కానీ మాల మాదిగ లకు స్థలాలు కేటాయించకపోవడం దీని వెనక అర్థమేమిటో మాకు తెలియటం లేదు మొన్న మంగళగిరిలో విద్యాశాఖ మినిస్టర్. నారా లోకేష్ బాబు పట్టాలు పంపిణీ కార్యక్రమము ఎస్సీలకు కేటాయించినారు మరియు మొన్న రొంపిచర్ల మండలంలో కొన్ని గ్రామంలో మన నర్సరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కూడా ఇళ్ల స్థలం లేని వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమం చేసినారు మరియు కూటమి ప్రభుత్వము ఎస్సీ ఎస్టీలకు అన్ని విధాలుగా అండగా నిలబడి స్థలం లేని నిరుపేదలు స్థలాలు పెట్టుకోమని ఆదేశాలు జారీ చేయడం కూడా జరుగుతుంది ఈ క్రమంలో ములకలూరు గ్రామంలో మాలా మాదిగలకు నరసరావుపేట తాసిల్దార్ పట్టాలు ఇవ్వకపోవడం దీని వెనక అంతర్గత సమస్య ఉందని మేము అనుకుంటున్నాము. మాలా మాదిగలు ఉండకూడదని కుల వివక్షత చూపుతున్నారా అనే కోణంలో బలంగా అర్థమవుతుంది. నవంబర్ 15 లోపు ములకలూరు




గ్రామంలో ఉన్న ఎస్సీలకు స్థలాలు కేటాయించకపోతే కచ్చితంగా రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్లి పల్నాడు జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా మొత్తం పిలుపునిచ్చి ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్-ఎస్ చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు కొండమూడి సురేష్, ఎమ్మార్పీఎస్ఎస్ వినకొండ నియోజకవర్గ అధ్యక్షులు సురభి, కోటేశ్వరరావు, విజయ్ కుమార్, పేరు పోగు రత్నకుమార్, ఎమ్మార్పీఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలు జనానికి కన్నీళ్లే మిగిల్చాయి : ప్రత్తిపాటి



- గ్రామీణ లబ్ధిదారుల్ని గుర్తించి, వారి సొంతింటి కల నెరవేర్చండి : మాజీమంత్రి ప్రత్తిపాటి.
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎం.ఏ.వై) పరిధిలో పట్టణంలో నిర్మిస్తున్న 207 ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడండి.
- గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల ఎంపికను తుదిగడువులోపు చేపట్టండి
- గృహనిర్మాణ శాఖపై మాజీమంత్రి ప్రత్తిపాటి సమీక్ష

**చిలకలూరిపేట అక్టోబర్ 25 లక్ష్యం న్యూస్** పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న బృహత్తర లక్ష్యం కోసం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని కూడా జగన్ ప్రభుత్వం నీరుగార్చిందని, ఇళ్ల నిర్మాణానికి కేంద్రమిచ్చిన నిధుల్ని దారిమళ్లించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎం.ఏ.వై)లో భాగంగా నియోజకవర్గానికి మంజూరైన గృహాలపై శనివారం ఆయన గృహనిర్మాణ శాఖ అధికారులతో క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పీఎం.ఏ.వై పథకంలో భాగంగా అర్బన్ పరిధిలో మంజూరైన 207 ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికీ ఇళ్లులేని కుటుంబాలు ఎన్ని.. ఇంకా ఎన్నిఇళ్లు అవసరమవుతాయి.. గతంలో ఇళ్లు నిర్మించుకొని నివాసముండని కుటుంబాల వివరాలు సేకరించాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్రం పట్టణాల్లో ఇళ్లు కట్టుకునే వారికి రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.80లక్షలు చెల్లిస్తోందన్నారు. పీఎం.ఏ.వై బీ.ఎల్.సీ 2.0 లో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన గృహ లబ్ధిదారుల ఎంపికకు కేంద్రం ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టిందని, అర్హుల వివరాల్ని ఈ యాప్ లో నమోదు చేయడం తప్పని సరి అని ప్రత్తిపాటి తెలిపారు. అర్బన్, రూరల్ పరిధిలో ఇళ్లు లేనివారు సచివాలయాల్లోని గృహనిర్మాణ శాఖ ఇంజనీర్ అసిస్టెంట్లను కలిసి తమ వివరాలు అందించాలన్నారు. పూర్తి సమాచారంపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన అనంతరం అర్హులకు కేంద్రపథకంలో ఇళు మంజూరవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పీఎం.ఏ.వై కింద ఇళ్లు నిర్మించాలను కునే వారు తమవివరాలను తుదిగడువు నవంబర్ 5 లోపే నమోదుచేసుకోవాలని, అధికారులు, సిబ్బందిని కలిసి పూర్తి వివరాలు అందించాలన్నారు. అలానే గృహనిర్మాణ సిబ్బంది.. సచివాలయ సిబ్బంది అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

### జగనన్న కాలనీలతో.. జనాలకు కన్నీళ్లు

### - వైసీపీ నేతలకు మేళ్లు

వైసీపీ ప్రభుత్వంలో నిర్మించ తలపెట్టిన జగనన్న కాలనీల నిర్మాణ పురోగతిపై ప్రత్తిపాటి అధికారుల్ని ప్రశ్నించగా వారు పెదవి విరిచారు. నివాసానికి అనుకూలం కాని ప్రాంతాలను ఇళ్ల నిర్మాణానికి ఎంపిక చేశారని, దాంతో లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదన్నారు. జగనన్న కాలనీల ముసుగులో గత ప్రభుత్వం ప్రజలకు కన్నీళ్లు మిగిల్చిందని, భూముల కొనుగోలు..చదును.. మౌలిక వసతులు కల్పన..ఇళ్ల నిర్మాణం ముసుగులో దాదాపు రూ.2వేల కోట్లవరకు అవినీతి జరిగిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నివాసయోగ్యం కాని భూముల్ని అధికధరకు కొని వైసీపీనేతలు భారీస్థాయిలో మేళ్లు పొందారన్నారు. పేదల కనీసఅవసరాలతో వ్యాపారం చేసిన గతపాలకుల అవినీతి వ్యవహారాలను కూటమిప్రభుత్వం తప్పక వెలికితీస్తుందని, ప్రజల సొమ్ము కాజేసినవారిని చట్టపరంగా శిక్షిస్తుందని స్పష్టంచేశారు. సమీక్ష సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మాద్దుమాల రవి, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు డిఇ కె. సాంబయ్య, ఏఈలు కె. విజయ్ కుమార్, బి. నరేంద్ర, షేక్ గౌస్ భాషా తదితరులున్నారు.


# సీఎం సహాయనిధితో పేదలకు ఆర్థిక భరోసా.

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.

### తాజాగా 51 మందికి

### రూ.28.03 లక్షలు మంజూరు.

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం చెక్కులు, ఎల్.ఓ.సీల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 51 మందికి రూ.28,03,743లు ఆర్థికసాయం తాజాగా మంజూరైంది.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 47 మందికి సీఎంఆర్ఎఫ్ రీ ఎంబర్స్ మెంట్ చెక్కులను, నలుగురికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను, సీఎం చంద్రబాబు నాయుడు గారి సందేశ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నుంచి సత్వరం ఆర్థికసాయం అందుతుందన్నారు. పేదలకు ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధిని నిలుస్తుందన్నారు.రెడ్డిగూడెం మండలంలోని ఏడుగురికి రూ.2,20,209లు, మైలవరం మండలంలోని 20 మందికి రూ.9,53,901లు, జి.కొండూరు మండలంలోని 9 మందికి రూ.5,31,295లు, ఇబ్రహీంపట్నం మండలంలోని ఏడుగురికి రూ.4,33,981లు, విజయవాడ రూరల్ మండలంలోని నలుగురికి రూ.2,44,357లు మొత్తం 47 మందికి రూ.23,83,743లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెల్లడించారు.ఇవికాక మరో నలుగురికి రూ.4,20,000లు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద వైద్య సేవలు, శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థికసాయం మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని



లబ్ధిదారులకు సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ వైజాగ్ లో కోటి నష్ట పరిహారం ఇచ్చారు

## ఏపీ లిడ్ క్యాప్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ సందీప్ సొంగ



**దెందులూరు , అక్టోబర్ 25:( లక్ష్యం)** వైజాగ్ పాలిమర్స్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం జరిగి మృత్యువాత గురైతే అదే రోజు కోటి రూపాయలు ఒక కుటుంబానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నష్టపరిహారం అందజేశారని ఏపీ లిడ్ క్యాప్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ వైఎస్ఆర్సిపి నేత సందీప్ సొంగ అన్నారు. శనివారం దెందులూరు లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కర్నూల్లో జరిగిన ఘోర బస్సు ప్రమాదం నేపథ్యంలో కూటమి ముఖ్యమంత్రి రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఐదు ఎకరాల పొలం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి లగ్జరీ బస్సులో ఎమర్జెన్సీ డోర్ ఎలక్ట్రానిక్ కాకుండా మాన్యువల్ ది పెట్టాలన్నారు ఆపరేటర్లకు నెల సమయం ఇవ్వాలన్నారు. బస్సు పర్మిట్ రెన్యువల్ సమయంలో ఆపరేటర్లు డోర్ మార్చినట్లు అప్లోడ్ చేయాలని చెప్పేలా తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు బంధువులు స్వచ్ఛంద సంస్థలు రాష్ట్ర ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యతిరేకత రాకముందే కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు ప్రభుత్వ ఉద్యోగం పొలం వెంటనే ఇవ్వాలని సందీప్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# పాస్టర్ల పైన క్రైస్తవుల పైన దాడులను నిరోధిస్తూ చట్టం చేయాలి

### మండల పిలోషిప్ పాస్టర్ అధ్యక్షులు పి జాన్

**పెదకాకాని, అక్టోబర్ 25. లక్ష్యం న్యూస్:** మండల కేంద్రమైన పెదకాకాని గ్రామంలో గల అంబేద్కర్ కాలనీలో శనివారం సాయంత్రం గాడ్స్ చర్చి నందు విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల పాస్టర్ ఫిలోషిప్ అధ్యక్షులు జాన్ మాట్లాడుతూ మండల పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు, క్రైస్తవ నాయకులు పిలుపుమేరకు చలో గుంటూరు కార్యక్రమం అక్టోబర్ 30న జయప్రదం చేయాలని కోరారు. భారతదేశ వ్యాప్తంగా చర్చిలపైన పాస్టర్ పైన క్రైస్తవుల పైన నిరంతర దాడులు జరుగుతున్నాయని, క్రైస్తవ మత వ్యాప్తిని అడ్డుకుంటున్నారని దీనిని నిరోధిస్తూ చట్టం చేయాలని కోరుతూఅక్టోబర్ 30వ తారీఖున గుంటూరు పట్టణంలోని నగరంపాలెం మూడు బొమ్మల సెంటర్ వద్ద ఉన్న బాప్టిస్ట్ చర్చి నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ జరుగుతుందని అన్నారు. ర్యాలీ కలెక్టరేట్ చేరుకున్న తర్వాత కలెక్టరేట్ ఎదుట మోకాళ్ళ పైన ప్రార్థన చేసి కలెక్టర్కు వినపత్రం ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. అనంతరం రెవిన్యూ కళ్యాణమండపం లో సభ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రైస్తవ నాయకులు ఏ ఈ ఎల్ సి నాయకులు లింగంగుంట్ల సాల్మన్ రాజు , ఆత్మకూరు వెంకటేశ్వర్లు, , మంద జేసుదాస్, ఆర్ అబ్రహం, ఆల్ ఇండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# భక్తులు, పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ..



**మంగళగిరి అక్టోబర్ 25 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)** మంగళగిరి దేవస్థానం సెంటర్లో కాపు రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు తన కుమారుడు తాటి శివ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం భక్తులు, పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా ఏపీఎస్పీ రిటైర్డ్ అధికారులు హాజరై భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కృష్ణారావు నాయుడు ప్రతి ఏడాది తన కుమారుడు శివ పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల ఆశ్రమం, అనాథ శరణాలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఈ ఏడాది దేవస్థానం సెంటర్లో భక్తులు, పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. నాయుడుని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్లల్లో జరిగే శుభకార్యాల సందర్భంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ రిటైర్డ్ అధికారులు, ఉద్యోగులు గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, ఎస్ శివ శంకరరెడ్డి, వీకే గోవర్ధనరావు, పీ పావనరావు, ఏ భాస్కరరెడ్డి, సీహెచ్ చిన్న వెంకటేశ్వర్లు, యు పెద్దిరాజు, కె నాంచారయ్య, పగడాల శ్రీను, వై గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఫిర్యాదుతో సంపత్నగర్లో ఖాళీ స్థలాల సమస్యను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే



**గుంటూరు అక్టోబర్ 25 లక్ష్యం ప్రతినిధి** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ప్రజల సమస్యల పరిష్కారంలో మరోసారి తన చొరవను, ప్రజల పట్ల నిబద్ధతను చాటుకున్నారు. ఇటీవల మహిళా గ్రీవెన్స్ డే సందర్భంగా గుంటూరు 20వ డివిజన్ సంపత్నగర్ 6వ లైన్ జెండా చెట్టు ప్రాంతానికి చెందిన కొంతమంది మహిళలు తమ “ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు చిట్టడవుల్లా మారి, వాటిలో విషసర్పాలు తిరుగుతున్నాయి. దోమల వల్ల పిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారు” అని ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదును పరిశీలించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి శనివారం స్వయంగా ద్విచక్రవాహనం పై సంపత్నగర్ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితిని పరిశీలించిన ఆమె చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాలు పూర్తిగా చెట్లతో, పొదలతో నిండిపోయి ఉన్నాయని గుర్తించారు. వెంటనే స్థానిక శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందిని పిలిపించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “ఇలాంటి సమస్యలు ఎప్పటి నుంచో ప్రజలు చెబుతున్నారు. ఖాళీ స్థలాలపై బోర్డులు ఏర్పాటు చేయమని ముందే ఆదేశించాను. కానీ ఇప్పటికీ చర్యలు తీసుకోలేదంటే మీ నిర్లక్ష్యం ఏంటో ఇక్కడ కనిపిస్తుందని అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఇళ్ల మధ్య చిట్టడవులు ఉండటాన్ని తానూ సహించనని స్పష్టం చేశారు. స్థల యజమానులను వెంటనే సంప్రదించి ఆ స్థలాలను శుభ్రం చేయాలని ఆదేశించారు.


# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




**దెందులూరు, అక్టోబర్ 25 :(లక్ష్యం)** ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో శనివారం జిల్లా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ద్వారా విద్యార్థులకు మెంటల్ హెల్త్ విషయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియల్ అధ్యక్షత వహించగా డాక్టర్ హెన్నా కోమలి మరియు డాక్టర్స్ కే శ్రీనివాస్ , సోషల్ వర్కర్ తిరుపతి స్వామి విద్యార్థులకు చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఒత్తిడికి గురికాకుండా మెంటల్ హెల్త్ ని ఎలా కాపాడుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై పోలిరెడ్డి ,వైస్ ప్రిన్సిపల్ లెక్చరర్ ఈశ్వర్ మరియు అజయ్ బాబు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ ఆధ్వర్యంలో

## పిల్లలకు కంటి పరీక్ష లు



నందిగామ కాకతియ అపోలో స్కూల్ లో బాల బాలికలకు ఉచితంగా క%శీ%టి పరీక్షలు చేసి అవసరం అయినా 56 మంది పిల్లలకు కళ్ళజోలు పంపిణీ చేశారు. స్కూల్ పిల్లలకు కంటి ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ అధ్యక్షులు మాలెంపాటి ప్రసాదరావు, జిల్లా ఛైర్పర్సన్ విజన్ కేర్ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు , కాకతీయ అపోలో స్కూల్ ప్రిన్సిపల్ కాపా రవీంద్ర , మరియు లయన్స్ క్లబ్ నాయకులు ఎర్రంరెడ్డి గాంధీ ,మండడపు సీతారామయ్య, నుకవరపు సాంబశివరావు , రాయిడి లక్ష్మీ నరసింహరావు , చల్ల గాంధీ , రామిరెడ్డి శ్రీధర్ , డాక్టర్ మహేంద్ర మొదలైన వారు పాల్గొన్నారు.

# నవంబర్ 1న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి,ఆర్ గవాయి గారిపై జరిగిన దాడికి నిరసనగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం తిరువూరు శాసనసభ్యులు కొలకపూడి శ్రీనివాసరావు గారిని కలిసిన్న MSP రాష్ట్ర నాయకులు, కోట డానియల్ మాదిగ,MRPS,ఎన్టీఆర్ జిల్లాఅధ్యక్షులు, ఆదూరి నాగమల్లేశ్వరరావు మాదిగ,MSP ఎన్టీఆర్ జిల్లాఅధ్యక్షులు, మంద పిచ్చయ్య మాదిగ,MSP తిరువూరునియోజకవర్గ నాయకులు,K V రత్నం మాదిగ,MSP ఏ కొండూరు మండల సీనియర్ నాయకులు, వేంపాటి డైమండ్ మాదిగ, కొర్లపాటి రత్నారావు మాదిగ,MRPS తిరువూరు మండల సీనియర్ నాయకులు, మోదుగు కాటయ్య మాదిగ,MSPగంపలగూడెంమండల నాయకులు, సంగిపు అంజయ్య మాదిగ,MRPS నాయకులు, పులి గోపిచంద్ మాదిగ , మొగులూరి రాము మాదిగ, పులి సతీష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# గుంతల రోడ్లో ప్రయాణించ లేకున్నాం

## మరమ్మత్తులు చేపట్టండి సారు..!



**లక్ష్యం న్యూస్:**
గుంతల రహదారిలో ప్రయాణించ లేకునామని మరమ్మత్తులు చేపట్టాలని రామకృష్ణాపురం గ్రామ వాసులు కోరుచున్నారు.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కోడూరు మండలం ద్వారకా గ్రామ వద్దనుంచి ఇరాలి గ్రామం వరకు రహదారి పై ఉన్న గుంతలలో నీరు నిలిచి జలా శయాన్ని తలపిస్తునాయని తెలుపుతున్నారు.రాత్రి సమయంలో ఈ రోడ్డుపై ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందికరంగా ఉందన్నారు. ఆర్& బీ అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టాలని కోరుచున్నారు.

# మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను ఆహ్వానించవద్దు. ఎస్ ఐ టి శివరామకృష్ణ



**యద్దపాడు అక్టోబర్ 25లక్ష్యం న్యూస్**
మండల పరిధిలోని తిమ్మాపురం జాతీయ రహదారివద్ద శుక్రవారం రాత్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ టి .శివరామకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ తనిఖీలలో వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారు లేదో తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా ఎస్ఐ టి శివరామకృష్ణ మాట్లాడుతూ, ప్రజల ప్రాణభద్రతను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని, మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను ఆహ్వానించవద్దని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.వాహనదారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, కుటుంబ సభ్యుల భద్రత కోసం బాధ్యతతో వ్యవహరించాలని ఎస్ఐ శివరామకృష్ణ సూచించారు. ఈ తనిఖీలలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# దెందులూరు డిప్యూటీ ఎంపీడీవో గా ఆశీర్వాదం



**దెందులూరు ,అక్టోబర్ 25: (లక్ష్యం)**
దెందులూరు మండల పరిషత్ కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో గా బి, ఆశీర్వాదం శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రంపచోడవరం డివిజన్లో పంచాయతీరాజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ పదోన్నతి పై దెందులూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవో భీమరాజును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అన్ని శాఖలను కలుపుకొని అభివృద్ధి పనులు ముందుకు సాగేలా కృషి చేస్తామన్నారు.

# జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా 'వాటర్ గ్రిడ్' పనుల పరిశీలన

## పల్నాడు దాహార్తికి శాశ్వత పరిష్కారం: కలెక్టర్

## మాచర్ల నియోజకవర్గం, రాయవరంలో పనులపై సంతృప్తి



**మాచర్ల (లక్ష్యం న్యూస్):**
మాచర్ల నియోజకవర్గం పరిధిలోని రాయవరం గ్రామంలో జరుగుతున్న 'వాటర్ గ్రిడ్' పథకం పనులను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా శుక్రవారం పరిశీలించారు. పనుల పురోగతిని ఆమె క్షుణ్ణంగా తనిఖీ చేసి, నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా భవిష్యత్తులో పల్నాడు ప్రాంత ప్రజలకు త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. పల్నాడు ప్రాంతానికి ఇటువంటి ప్రాజెక్టు ఎంతైనా అవసరమని ఆమె నొక్కి చెప్పారు. ప్రాజెక్టుకు సంబంధించి ఇంకేమైనా అనుమతులు అవసరమైతే, వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులకు సూచించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటిపారుదల శాఖ సీఈ సత్యనారాయణ, గ్రామీణ నీటిపారుదల శాఖ అడ్వైజర్ శ్రీ తోట ప్రభాకర్, ఆర్డీవో మురళీకృష్ణ, తాసిల్దార్ కిరణ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యానికి కేరాఫ్ జగన్ రెడ్డి

## టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్



**విజయపురిసౌత్: అక్టోబర్ 25 శనివారం (లక్ష్యం న్యూస్ )**
వైసీపీ ప్రభుత్వం లో జగన్ మోహన్ రెడ్డి కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా ప్రోత్సహించి కల్తీ మద్యానికి కేరాఫ్ గా నిలిచారని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్ ఆరోపించారు.శనివారం దారు నాయక్ మాట్లాడుతూ వైసిపి హయాంలో కల్తీ మద్యం,గంజాయి, నాటుసారా రాష్ట్రంలో ఏరులై పారిందన్నారు.అప్పటి మూలాలను గుర్తించి కల్తీ మద్యం కారకులపై చర్యలు చేపడితే జగన్ రెడ్డి దాన్ని టీడీపీ కి అంటగడతున్నాడని విమర్శించారు. కల్తీ మద్యం విషయంలో వైసీపీ తో అంటకాగిన టీడీపీ నేతలపై సైతం చర్యలు చేపట్టినట్లు గుర్తు చేశారు.కల్తీ మద్యంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సిట్ వేసిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తుంటే జగన్ రెడ్డి నిరాదరణ ఆరోపణలు చేస్తూ అభివృద్ధి ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.విశాఖ కు గూగుల్ డేటా సెంటర్ రావడం జగన్ రెడ్డికి కంటిమీద కునుకు లేకుండా చేసిందన్నారు. గూగుల్ వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందని ముందుగా విష ప్రచారం చేసి ప్రజల్లో వ్యతిరేకత రావడంతో జగన్ రెడ్డి రూటుమార్చి తన కృషి తోనే గూగుల్ వచ్చిందని నిసిగ్గుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్..






**చిలకలూరిపేట అక్టోబర్ 25 లక్ష్యం న్యూస్**
మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి కుమారుని వివాహం గుంటూరు నగరంలోని శ్రీ కన్వెన్షన్ నందు జరుగుచుండగా ఆ వివాహ వేడుకకుశాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్,నాయుడు రమేష్ హాజరై నూతన వధూవరులు గౌతమ్ రెడ్డి - డాక్టర్ తేజస్వినిరెడ్డిలనుఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు. అమెరికా లోని డల్లాస్ లో ఉంటున్న కట్టా వేణు-వెన్నెల కుమారుడు(పర్చూరు నియోజకవర్గం ఇనగల్లు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కొల్లా శ్రీనివాసరావు మనుమడు) విక్రాంత్ రెండోవ పుట్టినరోజు తాతపూడి లోని వారి స్వగృహం నందుపుట్టినరోజు వేడుకలు జరుగుచుండగా ఆ వేడుకల్లో శాసనమండలి సభ్యులుమర్రి రాజశేఖర్, సోమేపల్లి వెంకటసుబ్బయ్య, శ్రీ సోమేపల్లి వాసుపాల్గొని చిరంజీవి విక్రాంత్ ని ఆశీర్వదించరు. ఈ వేడుకలో వారివెంటపెంటెల వెంకటసుబ్బయ్య, సోమేపల్లి సురేష్, ఇంటూరి అశోక్, నంబూరి ఆదాం తదితరులున్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రతిపాటి





**చిలకలూరిపేట అక్టోబర్ 25 లక్ష్యం న్యూస్**
పట్టణం లోని నన్నపనేని కన్వెన్షన్ లో జరిగిన బొగ్గవరపు అంకమ్మరావు కుమార్తె, ప్రత్తిపాటి మేనకోడలు కీర్తి వివాహ వేడుకలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు,సతీమణివెంకట కుమారి,కుమార్తె డాక్టర్ స్వాతి, కుమారుడు శరత్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించరు.గుంటూరు లోని శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం రాత్రి మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు, జూలకంటి బ్రాహ్మనంద రెడ్డి కుమారుడు జూలకంటి గౌతమ్ రెడ్డి వివాహ వేడుకకు మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీ.వి. ఆంజనేయులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని చీరాల రోడ్డు లో సాయి వాసవి నగర్ నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకుమాను లక్ష్మి నరసింహారావు నూతన గృహప్రవేశం సందర్భంగా వారు ఏర్పాటుచేసుకున్న సత్యన్నారాయణ స్వామి వ్రతకల్ప కార్యక్రమానికి మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై, నరసింహారావు దంపతులను దుస్సాలువతో సత్కరించి, వారికి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియచేశారు.

# పోస్టల్ ఉద్యోగి చేత మోసపోయిన పేద దళిత వితంతు మహిళకు న్యాయం చేయాలంటూ ఎమ్మార్పీఎస్ నేతల డిమాండ్

## చిలువూరులో నిరాహార దీక్షకు సిద్ధమైన మహిళలు - పోస్టాఫీస్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపు

**మంగళగిరి అక్టోబర్ 25 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
చిలువూరు గ్రామానికి చెందిన పేద దళిత (మాదిగ) వితంతు మహిళ చిలువూరు అవ్వమ్మకు చిలువూరు పోస్టాఫీసులో విధులు నిర్వర్తిస్తున్న పోస్టల్ ఉద్యోగి కార్తీక్ మోసం చేసి నమ్మక ద్రోహానికి పాల్పడ్డాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధితురాలికి న్యాయం చేయాలని, కార్తీక్‌పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా చిలువూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడిన ఆ సంస్థ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ మాట్లాడుతూ – "నిరక్షరాస్యురాలు, రోజూ కూలీ చేసుకునే పేద దళిత వితంతు మహిళ అవ్వమ్మను నమ్మకద్రోహానికి గురిచేసిన కార్తీక్ తీరుపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. ఆమె నిధులు తిరిగి చెల్లించి న్యాయం జరగాలి" అని తెలిపారు..నాగరాజు మాదిగ వివరించిన ప్రకారం, 2018 నుండి 2023 వరకు అవ్వమ్మ జాతీయ చిన్న మొత్తాల పొదుపు పథకం కింద ప్రతి నెలా రూ.200 చొప్పున చెల్లిస్తూ



వచ్చిందని చెప్పారు. కాలపరిమితి ముగిసిన తరువాత ఖాతా పైకం పొందాలనుకున్నప్పుడు పోస్టల్ ఉద్యోగి కార్తీక్ ఆమెకు ఆ మొత్తం ఇవ్వకపోగా, "తర్వాత ఇస్తాను" అంటూ తప్పించుకున్నాడన్నారు. ఆమె నిరక్షరాస్యతను, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అతను అక్రమంగా ఆమె పొదుపు సొమ్మును దుర్వినియోగం చేశాడని తెలిపారు. అతనిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి, బాధితురాలికి రూ.1,50,000 (రూ.1,20,000 మూలధనం ం వడ్డీ) మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. "మూడు నెలల కాలంగా బాధితురాలి మొబైల్‌లో కార్తీక్‌తో జరిగిన ఫోన్ సంభాషణలు కూడా దర్యాప్తులో భాగం కావాలి" అని నాగరాజు మాదిగ స్పష్టం చేశారు. అతను అవినీతి, నమ్మకద్రోహానికి పాల్పడి పేదల సొమ్మును లాక్కున్నాడని తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో స్పందించకపోతే, ప్రజా సంఘాల మద్దతుతో చిలువూరు పోస్టాఫీస్ ఎదుట మహిళా సామూహిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు హెచ్చరించారు. "దళిత వితంతు మహిళకు జరిగిన ఈ మోసం సమాజం మొత్తానికి అవమానం. ఇటువంటి ఘటనలు తిరగరావాలంటే సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని అరికట్టాలి. బాధ్యులపై చట్టబద్ధమైన కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు ఏటుకూరి విజయ్‌కుమార్ మాదిగ, గుంటూరు జిల్లా నాయకులు కిన్నెర నాగరాజు మాదిగ, కొమరాల శ్రీనివాసరావు మాదిగ, నలుకుర్తి కోటేశ్వరరావు మాదిగ, బాధితురాలు చిలువూరు అవ్వమ్మ, అలాగే స్థానిక మహిళా కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# మన వాసు.. వాసవి మీడియారత్న!

## విజయవాడలో అవార్డు అందుకున్న వాసు విడేల అభినందనల వెల్లువ

**మంగళగిరి అక్టోబర్ 25 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
ఆంధ్రప్రదేశ్ శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆర్యవైశ్య జర్నలిస్టులకు జరిగిన సన్మానంలో మంగళగిరికి చెందిన సీనియర్ జర్నలిస్టు విడేల సాయిశ్రీనివాస్ (వాసు) సన్మానం అందుకోవడం విశేషం. మంగళగిరి అంబేద్కర్ విగ్రహసెంటర్– దేవస్థానం రోడ్డులో వృత్తిరీత్యా వాసు డిజటిల్ స్టూడియో నిర్వహిస్తూ... ప్రవృత్తిరీత్యా పాత్రికేయరంగంపై మక్కువతో గత దశాబ్దకాలంగా నీతి, నిజాయితీలతో కొనసాగుతూ ప్రముఖుల మన్ననలు పొందారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో కలం యోధులకు అభినందనమాల సన్మాన కార్యక్రమాన్ని విజయవాడలోని సంస్థ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శైవక్షేత్ర పీఠాధిపతులు, హిందూధర్మపరిరక్షకులు శివస్వామీజీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు సీఎస్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవాసంఘం కన్వీనర్ రవికుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వీరి సమక్షంలో మంగళగిరికి చెందిన విడేల సాయిశ్రీనివాస్ (వాసు) వాసవి మీడియారత్న అవార్డును అందుకున్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు ఉమ్మడి కడప జిల్లాకు చెందిన బద్వేల్, వేంపల్లె, రైల్వేకోడూరు, పోరుమామిళ్ల, దువ్వూరు తదితర ప్రాంతాల ఆర్యవైశ్య జర్నలిస్టులు అవార్డులు అందుకున్నవారిలో వున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 180మంది ఆర్యవైశ్య జర్నలిస్టులు ఈ వేదికపై సన్మానాలు అందుకోగా, వీరిలో మంగళగిరి నుంచి విడేల సాయిశ్రీనివాస్ ఉండడం విశేషం. జీవనోపాధికోసం ఓవైపు వాసు డిజటల్ స్టూడియో నిర్వహిస్తూ... మరోవైపు పాత్రికేయరంగంలోనూ నిస్వార్థసేవలు అందిస్తున్న వాసు డిప్లమా ఇన్ జర్నలిజం పూర్తిచేసి.. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి దూరవిద్యలో జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ పీజీ కోర్సు చేస్తున్నారు. అలాగే వార్తాప్రపంచం దినపత్రికకు మంగళగిరి విలేకరిగా సేవలందిస్తున్నారు. దాంతోపాటు వాసు టీవీ పేరిట నిర్వహిస్తున్న యూట్యూబ్ చానల్ ప్రజాదరణ పొందింది. స్వయంకృషితో పాత్రికేయరంగంలో రాణిస్తున్న విడేల సాయిశ్రీనివాస్ (వాసు) ఈ రోజు వాసవి మీడియారత్న అవార్డు అందుకోవడం వీరికి పాత్రికేయరంగంపై గల మక్కువను తెలియజేస్తోంది. పాత్రికేయరంగంలో తనకంటూ ఓ ప్రత్యేకత గుర్తింపును తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ... వాసవి మీడియారత్న అవార్డు అందుకున్న మన మంగళగిరి ప్రాంత పాత్రికేయుడు విడేల సాయిశ్రీనివాస్ (సాయి)కి సహచర జర్నలిస్టులు అభినందనలు తెలియజేస్తున్నారు.



ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం ,26-10-2025

# గుండె గుండెకూ ఆరోగ్య భద్రత నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**గుంటూరు అక్టోబర్ 25 లక్ష్యం ప్రతినిధి**


గుండె గుండెకూ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో 15 మంది లబ్ధిదారులకు రూ.32 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అనుకోని అనారోగ్యం కుటుంబాలను ఆర్థికంగాకుంగదీస్తున్నప్పుడు మేమున్నానంటూ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు



నియోజకవర్గంలో కేవలం ఏడాది కాలంలోనే సుమారు రూ.5 కోట్లకుపై సీఎం రిలీఫ్ ఫండ్ నిధులతో ప్రజారోగ్యాన్ని కాపాడామని తెలిపారు. ఇది సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుతం గుంటూరు ప్రభుత్వాస్పత్రికి మహర్దశ తీసుకొచ్చామని తెలిపారు. గత ప్రభుత్వంలో జీజీహెచ్ ను సర్వనాశనం చేశారని, ఇప్పుడు కార్పొరేట్ వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టమొచ్చినా తనను సంప్రదించవచ్చని, ఎల్లప్పుడూ ప్రజల కోసం పని చేస్తున్నానని తెలిపారు. అనారోగ్యానికి గురైన వారు అధైర్యపడొద్దని, ప్రభుత్వాస్పత్రిలో కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామనిఎం నసీర్ స్పష్టం చేశారు.

# పి ఎం ఏ వై గృహాల కేటాయింపులో మార్పులు

## 59 మందిపై కు రద్దు చర్యలు.



**చిలకలూరిపేట అక్టోబర్ 25 లక్షల న్యూస్**

పురపాలకసంఘ పరిది లో అమలవుతున్న ప్రధాన్ మంత్రి అయ్ వాస్ యోజన (అర్బన్) - ఎన్.టి.ఆర్ నగర్ ఎ.పి.టిడ్కో గృహ పథకంలో మొత్తం 4512 ఇళ్ళు నిర్మించి లబ్దిదారులకు కేటాయించినట్లు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు తెలిపారు.కమిషనర్ వివరాల ప్రకారం, 2025 ఏప్రిల్ నెలలో గృహాలకి సంబంధించి బ్యాంకు లోన్ నోటీసులు జారీ చేయగా, వీరిలో 59 మంది లబ్ధిదారులు నోటీసులు స్వీకరించకపోవడం, వివరణ ఇవ్వకపోవడం, ఆసక్తి చూపకపోవడం, ఆచూకీ లేకపోవడం, మరణించడం లేదా కుటుంబ సభ్యుల్లో అనర్హత వంటి కారణాలతో గుర్తించబడినట్లు తెలిపారు.దీని నేపథ్యంలో ప్రభుత్వ ఉత్తర్వు జి.ఓ. ఎంస్ నెం39, తేదీ 12.03.2025 నిబంధనల ప్రకారం ఈ 59 మందికి కేటాయించిన ప్లాట్ల రద్దు ప్రక్రియ ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. సంబంధిత వార్డుల పరిధిలో ఉన్న సచివాలయాల నందు ఆ ప్లాట్ల వివరాలను నోటీసు బోర్డులో ప్రజా పరిశీలనార్థం ప్రదర్శించినట్లు కమిషనర్ తెలిపారు.ఈ క్రమంలో ఎవరైనా లబ్ధిదారులు లేదా సంబంధిత వ్యక్తులు తమకు ఏవైనా అభ్యంతరాలు ఉన్న యెడల 31-10-2025 సాయంత్రం 4.00 గంటలలోగా లిఖితపూర్వకంగా సంబంధిత వార్డు సచివాలయములో లేదా పురపాలకసంఘ కార్యాలయములో సమర్పించాలని కమిషనర్ పి. శ్రీహరిబాబు విజ్ఞప్తి చేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం పోస్టర్లు

## ఆవిష్కరించిన మండల కన్వీనర్ వేపూరి

**రాజుపాలెం,అక్టోబర్ 25(లక్ష్యం న్యూస్):**

సత్తెనపల్లి వైసీపీ కార్యాలయంలో ప్రజా ఉద్యమ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన రాజుపాలెం మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు..ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ..ఈనెల 28వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమ ర్యాలీ కార్యక్రమం నియోజకవర్గంలో నిర్వహిస్తున్నామనీ,నాడు వైసిపి ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలకు పర్మిషన్ తీసుకువచ్చి 7 మెడికల్ కాలేజీలను ప్రారంభించారనీ, 4 మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తీసుకువచ్చారనీ, 6 మెడికల్ కాలేజీలు వివిధ దశలో ఉన్నాయనీ,ఒక మెడికల్ కాలేజ్ అందుబాటులోకి వచ్చిందంటే ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పేదలకు అందుబాటులోకి వస్తుందనీ, నేడు చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ పేదవాడికి వైద్య విద్యను, వైద్యాన్ని దూరం చేస్తున్నారనీ, ఈ ప్రైవేటీకరణను వైఎస్ఆర్సీపీ వ్యతిరేకిస్తుందనీ, ప్రైవేటీకరణ ఆపేంతవరకు పేదల తరఫున గజ్జల సుధీర్ భార్గవరెడ్డి ఆధ్వర్యంలో పోరాడతామని



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న రాజుపాలెం మండల కన్వీనర్ వేపూరి.

తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి చంద్రమౌళి , జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుబ్బారెడ్డి , జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు రెడ్డిగూడెం జానీ , జిల్లా కార్యదర్శి కమల్ భాష , నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు బండి కోటినాగిరెడ్డి , నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వేల్పుల వెంకటేశ్వర్లు , పెద్ద నెమలిపురి ఎంపీటీసీ నాగేశ్వరరావు , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోదాటి సీతారాములు , గుర్రాల పవన్ , రెడ్డిగూడెం ఆర్ఆర్ సెంటర్ వెంకటేశ్వర్ రెడ్డి , అంకాల డేవిడ్ , మద్ద కోటి , పెనుమల్ల మహేష్ , రఘునాథ్ రెడ్డి , ఆనోక్ , జోసఫ్ , హుస్సేన్ , తిరుమల వెంకటేశ్వర్లు , పప్పుల శ్రీనివాసరెడ్డి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోత దశలో పత్తిని కాపాడుకోవాలి: కలెక్టర్ కృతిక శుక్లా

## వెల్దుర్తిలో పంట పరిశీలన.. రైతులకు అందుబాటులో ఉండాలని అధికారులకు ఆదేశం

**మాచర్ల, అక్టోబరు 25 (లక్ష్యం న్యూస్ ):**

జిల్లాలో కురుస్తున్న వర్షాలు, రానున్న మూడు రోజుల పాటూ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అప్రమత్తమయ్యారు. శనివారం ఆమె వెల్దుర్తి గ్రామంలో పత్తి పంటలను పరిశీలించారు. ప్రస్తుతం కోత దశలో ఉన్న పత్తి పంటలకు వర్షాల కారణంగా నష్టం జరగకుండా, వాటిని కాపాడుకునే మార్గాలను రైతులకు తెలియజేయాలని అధికారులను ఆమె ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు నష్టపోకుండా ఉండేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, ఆర్డీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# 31న ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**గుంటూరుఅక్టోబర్ 25లక్ష్యం ప్రతినిధి**

ఈ నెల 31వ తేదీన ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ ఏఐటీయూసీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. శనివారం గుంటూరు లోని జిల్లా సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 105 సంవత్సరాల క్రితం ఏర్పడిన మొట్ట మొదటి కార్మిక సంఘం, దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సంఘం, బానిస వ్యవస్థకివ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘం, దేశంలో మౌళిక సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల కోసం, కార్మికుల రక్షణ కోసం పోరాటం చేసిన సంఘం ఏఐటీయూసీ అని, 105వవ్యవస్థాపక



దినోత్సవాన్నిఘనంగానిర్వహించవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న అన్ని హక్కులను కాలరాసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారశైలి ఉందన్నారు. 8 గంటల పనిదినాలు, 44 కార్మిక చట్టాలు, కార్మిక సంఘం ఏర్పాటు, సమ్మె హక్కు, పారిశ్రామిక వివాదల చట్టం తదితర అనేక చట్టాలు సాధించుకొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన వీటన్నిటికి తిలోదికాలు ఇచ్చి నాలుగు లేబర్ కోడ్లు అమలు పరచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలు పాల్పడిందని విమర్శించారు. కార్మిక చట్టాలు సాధించుకోవడం కోసం, నాలుగు లేబర్ కోట్లు ఉపసంహరించే దాని కోసం పోరాటాలు చేసేందుకు 31వ తేదీన కార్మిక వర్గం ప్రతిజ్ఞ చేయవలసిన అవసరం ఉందని రవీంద్రనాథ్ అన్నారు

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



**విజయపురిసౌత్ : అక్టోబర్ 25 శనివారం (లక్ష్యం న్యూస్)**

నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విజయపురిసౌత్ లోని అంబేద్కర్ సెంటర్,డౌన్ మార్కెట్,సాగర్ క్యాంపు ప్రాంతాల్లో నాగేంద్ర స్వామి ఆలయాల వద్ద భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేకువజాము నుంచే భక్తులు పుట్టల్లో పాలు పోసి మొక్కుబడులు చెల్లించుకున్నారు.ఆయా దేవాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.మధ్యాహ్నం అంబేద్కర్ సెంటర్ లోని నాగేంద్ర స్వామి ఆలయం వద్ద ధర్మకర్త వెంకన్న ఆధ్వర్యంలో 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# సీపీఐ కార్యాలయంలో ఘనంగా కళాకారుల దినోత్సవం..

## కళాకారుడు రమేష్ పుట్టినరోజు వేడుకలు..

**సత్తెనపల్లి,అక్టోబర్ 25(లక్ష్యం న్యూస్):**

సత్తెనపల్లిలో కళాకారుల దినోత్సవం సందర్భంగా విజయ్ బంకా ఫిలిమ్స్ డైరెక్టర్ బంకా విజయ్ ఆధ్వర్యంలో కళాకారుల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇదే రోజున జన్మించిన జూనియర్ రాజశేఖర్ గా పేరొందిన మల్లవరపు రమేష్ జన్మదిన సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మల్లవరపు రమేష్ చేత కేకు కట్ చేయించి, వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది సీపీఐ నాయకులు నరిసేటి వేణుగోపాల్ , ప్రముఖ సినీ రైటర్ జక్కం, ఏఐటీయుసీ జిల్లా నాయకులు కంబాల శ్రీనివాస్, సినీ నటులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, సత్తెనపల్లి పట్టణ సిపిఐ కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళ, కళ కోసం కాదు, ప్రజల కోసం, ప్రజా చైతన్యం కోసం అని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల కళాకారులు అమర్నాథ్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు రిటైర్మెంట్ ఉంటుంది కానీ కళాకారులకు రిటైర్మెంట్ ఉండదనీ, కళాకారులు ఎప్పటికీ మాజీలు కారని అన్నారు. ఈ సందర్భంగా వర్ధమాన డైరెక్టర్ విజయ్ బంకా మాట్లాడుతూ.. తాను ఎంతో ప్రతిష్టాత్మకంగా తన డైరెక్షన్ లో రాజీ పడకుండా ఖర్చుకు వెనకాడకుండా నిర్మాతగా, దర్శకుడిగా, కథా రచయితగా, మ్యూజిక్ డైరెక్టర్ గా, (గ్రాఫిక్స్), ఎడిటర్ గా, సాంగు, డైలాగు రచయితగా, డీఓపీగా అన్నీ తానై నిర్మిస్తున్న “బోరన్ - రీ బోరన్” అనే డెమో ఫిలిం నిర్మిస్తున్నానని అన్నారు. పల్నాడు ప్రాంతంలోని కళాకారులను ఎంపిక చేసుకోవడం జరిగిందనీ, తాను ఎంపిక చేసుకున్న నటులు ఎవరికివారు పోటీపడి నటించారని అన్నారు. అతి త్వరలో ఈ ఫిలిం ప్రేక్షకుల ముందుకు రానుందనీ, ఆలోచింప చేసే చిత్రంగా ఉంటుందని అన్నారు. సత్తెనపల్లికి చెందిన వల్లెం లక్ష్మీ


కళాకారుడు రమేష్ ను సన్మానిస్తున్న తోటి కళాకారులు.

చెన్నకేశవరావు, జొన్నలగడ్డ రత్నరాజు, పిడుగురాళ్లకు చెందిన రామకోటయ్య, వంగూరి జాన్ నటించారన్నారు. అబ్బూరు గ్రామానికి చెందిన మల్లవరపు రమేష్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రదారిగా వ్యవహరిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో నటులు , టిక్ టాక్ రాజా, చేబ్రోలు భాష తదితరులు పాల్గొన్నారు.

# భక్తి ప్రపత్తులతో నాగుల చవితి



**తెనాలి అక్టోబరు25(లక్ష్యంన్యూస్)**

పట్టణంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నాగుల చవితి పండుగ సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు దేవస్థానంలోని పుట్టలో పాలు పోసి, భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.రెండవ తిరుపతిగా బాసిల్లే శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వైకుంఠపురంలో నాగుల చవితి పండుగ సందర్భంగా భక్తుల రద్దీ పెరిగింది. తెల్లవారుజామునే దేవాలయానికి వచ్చిన భక్తులు కార్తీక మాస దీపారాధనలు, పూజలు చేసిన తదనంతరం దేవస్థానంలోని అత్యంత ప్రాశస్త్యం కలిగినటువంటి పుట్టలో పాలు పోసి భక్తితో పూజలు చేశారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సత్యనారాయణ గౌతం మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహిమాన్వితం కలిగిన పుట్టలో శ్రీ వేంకటేశ్వరుడు వెలిసినట్లు చెప్పారు. ఈ పుట్ట వద్ద పూజ చేసిన వారికి సంతానం లేని వారికి సంతానం, అలాగే వివాహం జరిగనివారికి వివాహం, మూగ, చెముడు ఉన్నవారికి మూగ, చెముడు పోయి మంచిగా ఉండటం వంటివి జరిగాయని చెప్పారు. ఈవో పర్యవేక్షణలో దేవస్థానంలో విశేష పూజలు జరిగాయి.

# 30న మెగా జాబ్ మేళ : నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్న కలెక్టర్



**గుంటూరు,అక్టోబరు 25 లక్ష్యం ప్రతినిధి:**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఈ నెల 30వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు శనివారం జాబ్ మేళా పోస్టర్ ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. 30వ తేది ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పొన్నూరు రోడ్ లో ఉన్న ఆంధ్రా ముస్లిం కళాశాల ప్రాంగణంలో జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నదని అన్నారు. దాదాపు 30 కి పైగాకంపెనీలుపాల్గొంటున్నాయని, 935 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో ఉన్న యువతి యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులుమహ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మెగా జాబ్ మేళాలో 10వ తరగతి నుంచి బి.టెక్ వరకు విద్యార్హత కలిగినవారు అర్హులన్నారు. ఈ జాబ్ మేళాలో ఎప్లానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రైమరియా హెల్త్ కేర్, నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయని తెలిపారు. విద్యార్హత, ఉద్యోగం అనుసరించి రూ.10 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని చెప్పారు. ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, పి.జి విభాగాల్లో విద్యార్హత ఉన్న 18-25 సంవత్సరాలవయస్సు గల నిరుద్యోగ యువతి యువకులు బయోడేటా లేదా రెస్యూమ్, విద్యార్హత సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావచ్చని వివరించారు.వివరాలకు డి. నరేష్ (98663 66187), రామకృష్ణా రెడ్డి (7731982861), ఎన్. కృపానందం (9581794605), టోల్ ఫ్రీ నంబర్: 9988853335, 8712655686, 8790118349, 8790117279 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని అన్నారు. ఔత్సాహిక యువతి యువకులు ముందుగా https://naipunyam.ap.gov.in/ అనే వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయకుండా ఉన్న యువతీ యువకులు జాబ్ మేళా జరుగు ప్రదేశంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు.

# యామిని వారి రిసెప్షన్ వేడుకల్లో యువనేత కోడెల శివరామ్



**నకరికల్లు,అక్టోబర్ 25(లక్ష్యం న్యూస్):**

సత్తెనపల్లి నియోజకవర్గంలో నకరికల్లు మండలం కండ్లకుంట గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు యామిని రామాంజనేయులు, సామ్రాజ్యంల కుమారుడు సుధాకర్, శ్రీచందనల రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్...ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,కోడెల అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.ద

# గుండ్లపల్లి గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ కృతికా శుక్లా..

**నకరికల్లు,అక్టోబర్ 25(లక్ష్యం న్యూస్):**

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా శనివారం నకరికల్లు మండలంలోని గుండ్లపల్లి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ కొనసాగుతున్న ఇండో-ఇజ్రాయిల్ వ్యవసాయ ప్రాజెక్ట్ బిల్డింగ్ పనులను పరిశీలించి పురోగతిని తెలుసుకున్నారు. అధికారులు, ఇంజనీర్లతో నిర్మాణ నాణ్యత, పనుల వేగం పై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్ట్ రైతులకు ఉపయోగకరంగా ఉండేలా అవసరమైన సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎస్ ఐ టి శివరామకృష్ణ

**యడ్లపాడు అక్టోబర్ 25 లక్ష్యం న్యూస్**

తుఫాను ప్రభావంతో మండలంలో కురువనున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ టి.శివరామకృష్ణ సూచించారు. కాలువలు, వాగులు పొంగిపొర్లుతున్న కారణంగా ప్రజలు చేపల వేటకు, ఈతకు వెళ్లరాదని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా పిల్లలను వాగుల వద్దకు పంపొద్దని, తల్లిదండ్రులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అసౌకర్యాలకు గురైన వారు లేదా అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్లు 100 లేదా 112లకు కాల్ చేసి సమాచారం ఇవ్వవచ్చని ఎస్ఐ పేర్కొన్నారు. సంక్షోభ పరిస్థితుల్లో పోలీసు శాఖ అందుబాటులో ఉంటుందని, ప్రజలు సురక్షిత ప్రదేశాల్లో ఉండాలన్నారు. ప్రజలందరూ ఈ సూచనలను గమనించి సహకరించాలని కోరారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లు..



**మాచర్ల అక్టోబరు 25 (లక్ష్యం న్యూస్):**
ఈ నెల 27న ముఖ్యమంత్రి వెల్దుర్తి పర్యటన నేపథ్యంలో, అందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు కలెక్టర్ కృత్తిక శుక్ల వెల్దుర్తి మండలంలో పర్యటించారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు, వేదిక నిర్మాణం, ఇతర లాజిస్టిక్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.మరోవైపు, స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి వివాహ రిసెప్షన్ ఈ నెల 27 న జరగనుంది. ఈ శుభకార్యానికి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ హాజరు కానున్నారు. సీఎం చంద్రబాబు పర్యటనను పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, ఎస్పీ కృష్ణారావు పరిశీలించారు

# బ్లింకిట్ బ్యాగ్‌లో గంజాయి రవాణా - ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



**మధురవాడ లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 25**
శనివారం ఉదయం 09:30 గంటల సమయంలో, పి.ఎం. పాలెం పోలీస్ స్టేషన్‌కు చెందిన WSI ఎన్. సునీత విశ్వసనీయ సమాచారం అందడంతో, సిబ్బందితో కలిసి కొమ్మాది ప్రాంతంలో దాడి చేశారు.దాడి సమయంలో ఇద్దరు వ్యక్తులు బ్లింకిట్ డెలివరీ బ్యాగ్‌లో గంజాయి తీసుకెళ్తూ ఉన్నట్లు గుర్తించబడగా, వారిని వెంటాడి పట్టుకున్నారు. విచారణలో వారిని నల్లబిల్లి గణేష్ (32.) హెూరో సంజయ్‌కుమార్ (29) గా గుర్తించారు. వీరి వద్ద నుండి మొత్తం 2 కిలోల గంజాయి స్వాధీనం చేసి, క్రైమ్ 622/2025 U/s 20(b)(ii) NDPS యాక్ట్ 1985 r/w 187 BNSS 2023 కింద కేసు నమోదు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు పంపించారు.ఈ కేసు దర్యాప్తు సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. భాస్కరరావు గారి పర్యవేక్షణలో జరుగుతోంది.ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. బాలకృష్ణ సూచనలు మేరకు ఇలాంటి నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్స్టెన్స్ (గంజాయి) అక్రమ రవాణా, నిల్వ, విక్రయం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సామాన్య ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పి.ఎం. పాలెం పోలీస్ స్టేషన్ (ఫోన్: 9440796060) కు తెలియజేయాలని సిఐ బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# కనపర్రు లో యువకులపై కుక్కల దాడి



**నాదెండ్ల అక్టోబర్ 25 లక్ష్యం న్యూస్**
మండల పరిధిలోని కనపర్రు గ్రామంలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రజలు, పెంపుడు జంతువులు, లేగదూడలు, కోళ్లపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. ఇదే పంచాయతీ శివారు మల్లాయపాలెం గ్రామానికి చెందిన దార్ల రవితేజ, దార్ల జోజప్పను శనివారం కుక్కలు కరిచి గాయపరిచాయి. వీరిద్దరిని నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కుక్కలను పట్టించి అడవిలోకి తీసుకెళ్లి వదిలేయాలని గ్రామస్తులు పంచాయతీ అధికారి లక్ష్మీనారాయణకు విన్నవించారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో డాక్టర్ భార్గవరెడ్డి

**సత్తెనపల్లి రూరల్,అక్టోబర్ 25(లక్ష్యం న్యూస్):**
గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి రూరల్ మండలం దీపాల దిన్నెల పాలెం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి..పారుపల్లి రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు , రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి , రాష్ట్ర ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి చిలకా జైపాల్ ,



వీరాంజనేయులు , పాటిబండ్ల గోపి , శ్రీధర్ , రవి ,



నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ . సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా
## తోటకూర సూర్యనారాయణ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్టీఆర్. జిల్ల నందిగామ పట్టణం 18 వ వార్డు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోటకూర సూర్యనారాయణ నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు తోటకూర సూర్యనారాయణ ని శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, బిసి.జాతీయ నాయకులు ఆర్.కృష్ణయ్య , రాష్ట్ర బీసీ . ఇన్చార్జ్ నూకానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ లోన్లు వెంటనే విడుదల చేయాలి:కోట సుబ్బు మాదిగ

**నరసరావుపేట అక్టోబర్ 25 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఈ రోజు పల్నాడు జిల్లాలో ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కార వేదిక లో ఎస్సీ కార్పొరేషన్ లోన్లు వెంటనే విడుదలచేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ అలాగే నిరుపేద కుటుంబాలుకు ప్రవేట్ హాస్పటల్లో అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా సేవలందిస్తున్న పూర్తిగా అమలు కావడం లేదని దీనివల్ల పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ. ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వినుకొండ ఇంచార్జ్ పచ్చి గోళ్ళ సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గార్లపాటి దాసు మాదిగ ఎమ్మార్పీఎస్ పట్టణ యువజన నాయకులు పాలేపోగు వరుణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి
## అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.వందన




నందిగామ జిల్లా 16వ అదనపు న్యాయమూర్తి ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నందిగామ సబ్ జైల్ నీ సందర్శించారు జైలు పరిసర ప్రాంతమును తనిఖీ చేసి ఖైదీల వివరాలు వారికి అందుతున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నరూ లీగల్ ఎయిడ్ న్యాయవాది షేక్ ఆజాద్ జైలు సూపర్డెంట్ సిహెచ్ సీతారామారావు పాల్గొన్నారు


# సెయింట్ జోన్స్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం స్పెల్ బీ కాంపిటీషన్

**కారంపూడి అక్టోబర్ 25 (లక్ష్యం న్యూస్)**
పల్నాడు జిల్లా కారంపూడి మండలంలో స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్పెల్ బీ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్లో విద్యార్థులు ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. నాలుగు గ్రూపులు రెడ్ గ్రూప్ విద్యార్థులు, బ్లూ గ్రూప్ విద్యార్థులు,గ్రీన్ గ్రూప్ విద్యార్థులు,ఎల్లో గ్రూప్ విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు.కాంపిటీషన్లో భాగంగా మొదట రౌండ్ రెండో రౌండ్ లో అందరికీ సమానంగా ఉన్నారు. మూడో రౌండ్లో తక్కువ స్కోరుతో ఎల్లో గ్రూప్ విద్యార్థులు ఉండగా నాలుగు రౌండ్ 5 రౌండ్లో ఎల్లో గ్రూప్ విద్యార్థులు విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ రెవరెండ్, అనిల్ కుమార్ హాజరయ్యారు. ఇలాంటి కాంపిటీషన్లో విజయం సాధించిన ప్రతి విద్యార్థికి ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ సిస్టర్ బినోమా విద్యార్థులు పోటీ తత్వంలో ఇంకా మెరుగైన విద్యను అందించడంలో మా సెయింట్ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ముందుంటుంది తెలియపరిచారు. ప్రతిభను గణపరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియపరిచారు. కాంపిటీషన్లో ఎల్లో గ్రూపు విద్యార్థులకు ఈ కాంపిటీషన్ లో



పాల్గొన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# నీటి గుంటలో పడి ఆవులు మృతి



చందర్లపాడు మండలం పున్నవల్లి గ్రామానికి చెందిన వేల్పుల భాస్కరరావు తండ్రి వీరయ్య కి చెందిన రెండు ఆవులు ప్రమాదవశాత్తు లోతైన గుంటలో పడి చనిపోయినవి వాటి విలువ సుమారు లక్ష రూపాయలకు పైన ఉంటుందని ఆవుల యజమాని తెలియజేసినాడు. అతను వాటిపైనే ఆధారపడి, రైతులకు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ ఉన్నారు నేడు అవి చనిపోవడంతో రేపటినుండి నా జీవనం ఎలా అనే తెలియని అయోమయ స్థితిలో ఉన్నాడు అతని పరిస్థితి హృదయ విదారకంగా ఉన్నది ప్రభుత్వం తరుపున సహాయం కోరాడు.

# ప్రముఖ పారిశ్రామికవేత్త బత్తిని నాగేశ్వరరావు తీవ్ర అస్వస్థత



ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు వెంటనే

## ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు

**నరసరావుపేట అక్టోబర్ 25 (లక్ష్యం న్యూస్)::**
ప్రముఖ పారిశ్రామిక ప్రముఖుడైన బత్తిని నాగేశ్వరరావు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన ఆందోళన కలిగించింది. పోలీసుల విచారణ సమయంలో ఈ సంఘటన జరగడంతో కుటుంబ సభ్యులు, బంధువులు భయభ్రాంతుల్లో మునిగారు. అయితే సమాచారం తెలుసుకున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వెంటనే చర్య తీసుకుని, మహాత్మా గాంధీ ఆసుపత్రికి చేరుకుని బత్తిని నాగేశ్వరరావు ను పరామర్శించారు. కొన్నేళ్ల క్రితం విజయవాడలోని ఒక వ్యక్తితో జరిగిన ఆర్థిక లావాదేవీల విషయంలో డిఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరైన బత్తిని నాగేశ్వరరావు, పోలీసుల సమక్షంలోనే తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పోలీసులు ఆయనను హుటాహుటిగా నరసరావుపేటలోని మహాత్మా గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి తాత్కాలికంగా స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ సంఘటన గురించి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి చేరుకున్నారు. పరామర్శించిన ఆయన, వైద్యులతో చర్చించి ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు.

# కౌశలం సర్వే పూర్తి చేయండి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట అక్టోబరు 25 (లక్ష్యం న్యూస్)::**
సోమవారం లోగా జిల్లాలో కౌశలం సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో వర్క్ ఫ్రమ్ హెూం సర్వే, పీఎం అవాస్ యోజన, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర, సిటిజెన్ ఈకేవైసీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వర్క్ ఫ్రమ్ హెూం ద్వారా నిరుద్యోగులకు ఇంటి వద్దే ఉపాధి కల్పించే అవకాశాలను పరిశీలిస్తోందని, ఆశావహుల సర్వే, ఈకేవైసీ వెంటనే పూర్తి చేయాలన్నారు.జిల్లాలో మంజూరైన గోకులం షెడ్ల నిర్మాణాలు డిసెంబరు 15 నాటికి పూర్తి చేయాలని డ్వామా పీడీని ఆదేశించారు. ఉపాధి కూలీల జాబ్ కార్డుల పునరుద్ధరణ (ఈకేవైసీ) మూడు రోజుల్లో పూర్తి



చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణాలు, సుందరీకరణ పనులు లక్ష్యం మేరకు చేయాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస యోజన ఇళ్ల




నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి, డీపీఓ నాగేశ్వర్ నాయక్, డీఎల్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ పై కారంపూడి లో
## కోటి సంతకాల సేకరణ



**కారంపూడి అక్టోబర్ 25 (లక్ష్యం ప్రతినిధి)**
రాష్ట్రంలో పీపీపీ విధానానికి వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల కార్యక్రమంతో కూటమి ప్రభుత్వ కళ్ళు తెరిపిద్దామని వైసిపి మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, మండల యువజన అధ్యక్షులు చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కారంపూడిలో కోటి సంతకాల కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు ప్రజల వద్దకు వెళ్లి పీపీపీ విధానం వల్ల కలిగే నష్టాన్ని వివరించి వాటికి వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. వారు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మాణం చేపట్టి వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా ఆధునిక వైద్యాన్ని పేదలకు అందించాలని సంకల్పంతో చేపట్టారన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ లను పిపిపి విధానం తీసుకువచ్చారన్నారు.పీపీపీ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేట్ పరం చేయడం వల్ల సీఎం చంద్రబాబు నాయుడు తన వారికి మేలు చేకూర్చి ప్రజలకు నష్టం చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమం లో మల్లారెడ్డి, బైరాగి వర్మ, గోపినాయక్, శేషయ్య, పొందుగుల శ్రీను, గుండెబోయిన శివ, చిలుకూరి రవీంద్రారెడ్డి, దొంతా అంజి, దినకర్, నాగేటి శివ, బిక్కం నరిసి, శ్రీను, కుమార్ , త్రినాధ్ వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం పోస్టర్ను ఆవిష్కరించిన మండల కన్వీనర్ భవనం..

**నకరికల్లు,అక్టోబర్ 25(లక్ష్యం న్యూస్):**
నకరికల్లు వైసీపీ కార్యాలయంలో ప్రజా ఉద్యమం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి..ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ..ఈనెల 28వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమ ర్యాలీ కార్యక్రమం నియోజకవర్గంలో నిర్వహిస్తున్నామనీ, నాడు వైసీపీ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలకు పర్మిషన్ తీసుకువచ్చి, 7 మెడికల్ కాలేజీలను ప్రారంభించారనీ, 4 మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తీసుకువచ్చారనీ, 6 మెడికల్ కాలేజీలు వివిధ దశలో ఉన్నాయనీ,ఒక మెడికల్ కాలేజ్ అందుబాటులోకి వచ్చిందంటే ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పేదలకు అందుబాటులోకి వస్తుందనీ, నాడు జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ తీసుకువచ్చారనీ, నేడు చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ పేదవాడికి వైద్య విద్యను, వైద్యాన్ని దూరం చేస్తున్నారనీ,ఈ ప్రైవేటీకరణను వైఎస్ఆర్సీపీ వ్యతిరేకిస్తుందనీ, ప్రైవేటీకరణ ఆపేంతవరకు పేదల తరఫున గజ్జల సుధీర్ భార్గవరెడ్డి ఆధ్వర్యంలో పోరాడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బూతు కమిటీ జనరల్ సెక్రెటరీ మేడం ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ పాలూరి రాజశేఖర్ రెడ్డి, పల్నాడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ నరసయ్య, పల్నాడు జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు సురేష్, ఎండి రసూల్ (ఎక్స్ ఫీల్డ్



అసిస్టెంట్), గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బైరెడ్డి పరమేశ్వర రెడ్డి, మైనార్టీ కన్వీనర్ జిలానీ , ఎంపీటీసీ అంజిరెడ్డి, కొణతం నాగిరెడ్డి , రుసుం శీను , దావూద్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం ,26-10-2025

# బాలయ్య ఒంటరి!

**అనంతపురం, అక్టోబరు 25, లక్ష్యం న్యూస్:**
నందమూరి బాలకృష్ణ కేవలం సినీ హీరో మాత్రమే కాదు. సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ తనయుడు. హిందూపురం శాసనసభ్యుడు. మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణకు టీడీపీ నేతలు అండగా నిలవడం లేదా? అంటే లేదనే అంటున్నారు. అందులోనూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు నందమూరి బాలకృష్ణ వియ్యంకుడు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు పిల్లనిచ్చిన మామ. ఇన్ని ట్యాగులున్న బాలయ్యకు అండగా నిలబడేందుకు టీడీపీలో ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడంపై నందమూరి బాలకృష్ణ అభిమానుల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. టీడీపీలోనూ అదే చర్చ నడుస్తుంది. కారణమయ్యాయటఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో... ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నందమూరి బాలకృష్ణ అప్పట్లో రాజకీయాల్లో కలకలం రేపాయి. జగన్ ను సైకోగాడంటూ.. చిరంజీవిపైన వ్యాఖ్యానించడంతో కూటమి పార్టీల్లోనే ఇబ్బందులు వచ్చే అవకాశముందని భావించి చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. హైదరాబాద్ లో ఆరోగ్యం బాగాలేక నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేత అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి కొంత నష్ట నివారణ చర్యలు చేపట్టారు. అప్పుడు కూడా నందమూరి బాలకృష్ణకు అండగా నిలుస్తూ ఎవరూ మాట్లాడలేదు. ఒక్క సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాత్రమే బాలకృష్ణకు అండగా నిలిచారు... తాజాగా నందమూరి బాలకృష్ణపై వైసీపీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి బాలకృష్ణ తాగి వచ్చాడంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు బాలయ్య ఫాన్స్ ను ఆగ్రహానికి గురి చేశాయి. కల్తీ మద్యం పైన, ఇతర విషయాలపై జగన్ మాట్లాడిన వాటికి మాత్రం మంత్రులు, టీడీపీ నేతలు రియాక్ట్ అయ్యారు కానీ, బాలకృష్ణ వ్యవహారంలో మాత్రం ఎవరూ వేలు పెట్టే సాహసం చేయలేదు. నందమూరి బాలకృష్ణపై అంతటి తీవ్రస్థాయిలో కామెంట్స్ చేస్తే ఎందుకు టీడీపీ నేతలు అండగా నిలబడలేదన్నది బాలకృష్ణ ఫ్యాన్స్ మాత్రం వర్రీ అవుతున్నారు. నందమూరి బాలకృష్ణ పార్టీ కోసం ఇంత కష్టపడుతున్నప్పటికీ ఆయనను విమర్శించినా ఏ ఒక్కరూ రియాక్ట్ కాకపోవడం వెనక బలమైన కారణం ఉండి ఉంటుందంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత మాత్రమే దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మద్యం తాగొచ్చారా...

బాలకృష్ణ గురించి చెప్పనవసరం లేదు. ఆయన తన మనసులో ఉన్న మాటనే చెబుతారు. ఏది ఉంచుకోరు కూడా. మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీలోనే ఉతికి ఆరేశారు. వాడు సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకొని మాట్లాడారు. సినీ పరిశ్రమను అగౌరవపరిచారు అంటూ చెప్పే క్రమంలో చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో.. జగన్మోహన్ రెడ్డి పై బాలకృష్ణ కామెంట్స్ పక్కకు వెళ్లిపోయాయి. అయితే బాలకృష్ణను మాత్రం జగన్మోహన్ రెడ్డి మరిచిపోలేకపోతున్నారు. తనను సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకోవడాన్ని తట్టుకోలేకపోతున్నారు. జగన్ ఇటీవల ప్రెస్ మీట్ లో అది స్పష్టంగా తెలుస్తోంది. బాలకృష్ణ అసెంబ్లీకి తాగి వచ్చాడు అంటూ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా బాలకృష్ణపై ఏ రేంజ్ లో ఆయనకు కోపం ఉందో అర్థం అవుతుంది.జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణకు పెద్ద అభిమాని అని అంతా చెబుతారు. రాజకీయాల్లోకి రాక మునుపు బాలకృష్ణ అభిమాన సంఘం ప్రతినిధిగా ఉండేవారని ఒక ప్రచారం ఉంది. పైగా బాలకృష్ణ విషయంలో రాజశేఖర్ రెడ్డి సాయం చేశారని.. జగన్మోహన్ రెడ్డికి సాఫ్ట్ కార్నర్ ఉందని వైసీపీ నేతలు తరచూ చెబుతుంటారు. కానీ మొన్నటి అసెంబ్లీ ఎపిసోడ్లో బాలకృష్ణ సినిమాల్లో విలన్లపై డైలాగ్ కొట్టినట్టే.. జగన్మోహన్ రెడ్డిని ఇచ్చి పడేశారు. ఎవడు ఆ సైకో గాడా అంటూ తేలిగ్గా మాట్లాడారు. సినీ పరిశ్రమ పెద్దలు నాటి సీఎం జగన్ ను తనను రమ్మన్నారని.. కానీ తాను వెళ్లలేదని.. ఆ సైకో గాడిని కలిసేందుకు తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పినట్లు చెప్పారు బాలకృష్ణ. ఎవరో వెళితే జగన్ తగ్గారన్నది తప్పు అని.. అందులో ఎంత మాత్రం నిజం లేదని తేల్చి



చెప్పారు. దీంతో మెగాస్టార్ చిరంజీవి పై బాలకృష్ణ ఏదేదో అన్నారని సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. చిరంజీవి స్పందించడంతో అదే హైలెట్ అయింది.అయితే అదే రోజు శాసనసభకు బాలకృష్ణ మందు తాగి వచ్చారని తాజాగా ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి. మద్యం తాగి వచ్చిన వ్యక్తికి శాసనసభలో అనుమతిస్తారా? అంటూ విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. దీంతో బాలకృష్ణ వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డి హర్ట్ అయినట్లు తెలుస్తోంది. వాస్తవానికి బాలకృష్ణ ఎపిసోడ్ లో చిరంజీవి ద్వారా పొలిటికల్ మైలేజీ పొందాలని వైసీపీ భావించింది. కానీ ఆ ప్రయత్నాలు పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇటీవల కందుకూరు నియోజకవర్గంలో జరిగిన హత్యను సైతం అలానే వినియోగించుకోవాలని చూశారు. కమ్మ, కాపు కులాల మధ్య.. నేతల మధ్య.. వ్యక్తుల మధ్య ఏ చిన్నపాటి పరిణామాలు జరిగిన తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది జగన్ మాటల్లో సైతం అర్థమవుతోంది. కమ్మ సామాజిక వర్గం పై ఆశలు వదులుకున్న జగన్ ఇప్పుడు కాపుల విషయంలో మాత్రం జాగ్రత్త పడుతున్నారు. అందుకే మరోసారి బాలకృష్ణ ఎపిసోడ్ను గుర్తుచేసి చిరంజీవి అభిమానులను, కాపు సామాజిక వర్గం అభిమానాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. అయితే జగన్ చేసిన వ్యాఖ్యలపై బాలకృష్ణ ఎలా స్పందిస్తారో చూడాలి.

# ఆ 3 జిల్లాల్లో రియల్ బూమ్

**విశాఖపట్టణం, అక్టోబరు 25, లక్ష్యం న్యూస్:**
ఏపీలో పారిశ్రామిక రంగం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ పెట్టుబడులలో ఎక్కువ భాగం ఉత్తరాంధ్ర జిల్లాలు.. అందులోనూ విశాఖ కేంద్రంగా తరలివెళ్తున్నాయి. డేటా సెంటర్లతో పాటుగా ఐటీ సంస్థలు, టూరిజం రంగాలలోనూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంతో పాటుగా అనకాపల్లి జిల్లా, విజయనగరం జిల్లాల్లోనూ రియల్ ఎస్టేట్ పుంజుకుంటున్నట్లు రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి.పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహకాలు, తక్కువ ధరకే భూకేటాయింపులతో అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించే పనిలో పడింది. అలాగే ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. అయితే ఎక్కువ పెట్టుబడులకు, కంపెనీలకు గమ్యస్థానంగా విశాఖ నిలుస్తోంది. సాగర తీరం విశాఖపట్నంలో ఇప్పటికే పలు కంపెనీలు నెలకొల్పి ఉండటం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా విశాఖను నిర్మించే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉండటంతో ఏపీలో పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్గా విశాఖపట్నం నిలుస్తోంది. పలు డేటా సెంటర్లు, ఐటీ సంస్థలు, ఇన్ ఫ్రా రంగం, ఎనర్జీ కంపెనీల రానుండటంతో విశాఖలో రియల్ ఎస్టేట్ బూమ్ వస్తోంది.మరోవైపు తూర్పు తీరంలో డేటా స్టోరేజ్, టెక్నాలజీ రంగాలలో మేజర్ హబ్గా విశాఖపట్నం రూపాంతరం చెందుతోంది. గూగుల్ అనుబంధ సంస్థ అయిన రైడెన్ ఇన్ఫోటెక్ విశాఖలో డేటా సెంటర్ నిర్మిస్తోంది. విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతంలోని తర్లువాడ, అడవివరం, రాంబిల్లిలలో ఉన్న మూడు క్యాంపస్లలో ఒక గిగావాట్ డేటా సెంటర్ క్లస్టర్ను నిర్మించడానికి గూగుల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందం ప్రకారం గూగుల్ విశాఖ డేటా సెంటర్ కోసం రూ.87,520 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీనిని వచ్చే ఐదేళ్లలో లక్షా 33 వేల కోట్లకు పెంచనున్నారు.సిఫీ టెక్నాలజీస్ కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్కు మంత్రి నారా లోకేష్ ఇటీవల శంకుస్థాపన చేశారు. మరోవైపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే.. కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని.. ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాలను విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుందని భావిస్తున్నారు. భారతదేశంతో పాటు సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయిలాండ్ వంటి దేశాల మధ్య వేగవంతమైన డేటా ప్రాసెసింగ్కు అవకాశం ఉంటుందంటున్నారు.మరోవైపు మెటా సంస్థ కూడా తన అండర్ సీకేబుల్ ప్రాజెక్ట్ వాటర్వర్త్ కోసం విశాఖపట్నంను ల్యాండింగ్ సైట్గా ఎంచుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశాఖపట్నంలో 1 గిగావాట్ డేటా సెంటర్ను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మెటా సంస్థకు గతంలో విశాఖలోని రుషికొండ ఐటీ హిల్స్లో ఐటీ డెవలప్మెంట్ సెంటర్ కోసం దాదాపు 20 ఎకరాల భూమిని కేటాయించారు. మెటా కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందు వస్తే.. ఈ ప్రాజెక్ట్ ద్వారా విశాఖకు రూ. లక్ష కోట్లు పెట్టుబడిని తీసుకువస్తుందని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్నారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం అదానీ ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ పార్క్ కోసం కూడా భూమిని కేటాయించింది. ఈ ప్రాజెక్టుకు జనవరిలో పర్యావరణ అనుమతి లభించింది. దీని ద్వారా దాదాపు రూ. 20,000 కోట్ల పెట్టుబడి రావొచ్చని అంచనా.మరోవైపు ప్రముఖ ఐటీ సంస్థలు కూడా విశాఖకు క్యూ కడుతున్నాయి. టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, యాక్సెంచర్ వంటి ఐటీ సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ పుంజుకుంది. మరోవైపు విజయనగరం జిల్లాలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు కూడా వేగం పుంజుకున్నాయి. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ పనులను పూర్తి చేయనున్నారు. అలాగే పలు టూరిజం, హోటల్స్ రాకతో విజయనగరంలోనూ రియల్ బూమ్ పెరుగుతోంది. ఇక అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, డ్రగ్ పార్కు, ఫార్మా కంపెనీలు వస్తూ ఉండటంతో అక్కడ కూడా రియల్ ఎస్టేట్ పుంజుకున్నట్లు రియాల్టీ రంగ నిపుణులు చెప్తున్నారు.మరోవైపు ఏపీకి వచ్చే పెట్టుబడులలో ఎక్కువ శాతం ఉత్తరాంధ్ర జిల్లాలకు వెళ్తూ ఉండటంతో ఆ జిల్లాల్లో రియల్ ఎస్టే?ట్ పుంజుకుంది. ఇక విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ప్రకటన తర్వాత ఇది మరింత పెరిగిందని సమాచారం. దీనికి తోడు కేంద్రం నిర్మాణ రంగ సామాగ్రి మీద జీఎస్టీని 18 శాతానికి తగ్గించడంతో.. నిర్మాణ వ్యయం కూడా తగ్గుతోంది. దీంతో నిర్మాణాల్లోనూ వేగం పెరుగుతోంది. మొత్తంగా ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలతోఅనకాపల్లి జిల్లా నక్కపల్లి నుంచి విశాఖపట్నం, విజయనగరం మీదుగా, శ్రీకాకుళం జిల్లా వరకు రియల్ ఎస్టేట్ బూమ్ నెలకొందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి. దీంతో ఈ ప్రాంతాల్లో భూముల ధరలు పెరుగుతున్నాయని.. వచ్చే రోజుల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నాయి.

# జగన్ పై చర్యలు తీసుకుంటారా...

**విజయవాడ, అక్టోబరు 25, లక్ష్యం న్యూస్:**
సెంబ్లీకి వెళ్లేందుకు భయపడుతున్న జగన్ రెడ్డి అసెంబ్లీని కించ పరిచారు. బాలకృష్ణ తాగి అసెంబ్లీకి వచ్చారని అడ్డగోలుగా మాట్లాడారు.స్పీకర్ నుంచి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ మధ్య నర్సీపట్నం వెళ్లినప్పుడూ స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేశారు. ఆయన ఇలా మాట్లాడటం అసెంబ్లీని కించ పర్చడమేనని కూటమి నేతలు వరుసగా తెరపైకి వచ్చి విమర్శలు చేస్తున్నారు. జగన్ రెడ్డి అసెంబ్లీకి రాకుండానే కించ పరిచారు.. ఇప్పుడు ఆయనకు సంబంధం లేకుండా అసెంబ్లి జరుగుతున్నా.. అదే పని చేశారు. ఇదంతా కూటమి నేతలు ఎందుకు చెప్పుకుంటున్నారు?. ఆయనపై చర్యలు తీసుకోవాలనుకుంటున్నారా? తీసుకుంటామని బెదిరిసు _న్నారా?ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా కరణం బలరాం.. అసెంబ్లీకి సంబంధం లేని కార్యక్రమంలో ఎక్కడో బయట.. స్పీకర్ గా ఉన్న సురేశ్ రెడ్డిపై విమర్శలు చేశారు. కరణం బలరాంపై అప్పటికే పగ పెంచుకున్న వైఎస్ అండ్ కో.. ఆయనను ఎలాగైనా శిక్షించాలనుకున్నారు. ఆయన అసెంబ్లీకి వచ్చి దూకుడుగా మాట్లాడటం ఇష్టం లేక ..ఆయనపై సస్పెన్షన్ వేటు వేయడానికి దాన్ని కారణం చేసుకున్నారు. బయట అసెంబ్లీని కించపరిచారని.. చర్యలు తీసేసుకున్నారు. ఇప్పుడు జగన్ రెడ్డి అంత కంటే ఎక్కువగా మాట్లాడుతున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై జగన్ అసభ్యంగా మాట్లాడుతున్నారు. అదే సమయంలో బాలకృష్ణ గురించి అనుచితంగా మాట్లాడారు. బాలకృష్ణ తాగి వచ్చారన్నదానికి ఆయన దగ్గర ఉన్న ఆధారాలేమిటో బయట పెట్టాల్సింది. అసెంబ్లీ గౌరవాన్ని తగ్గించడానికే జగన్ రెడ్డి కుట్రపూరితంగా ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. అయితే జగన్ రెడ్డిపై చర్యలు తీసుకోవడానికి కూటమికి ధైర్యం ఉండదు. పెద్దగా అవకాశం కూడా లేదు. ఎందుకంటే ఆయన అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీకి రాని ఆయన .. రాళ్లేస్తున్నారు.జగన్ పై చర్యలు తీసుకోవాలంటే సస్పెన్షన్ ఒక్కటే మార్గం కాదు.. అనర్హతా వేటు కూడా వేయవచ్చు. మరో ఇరవై రోజుల అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే ఆయన అరవై రోజుల కోటా పూర్తవుతుంది. అప్పుడు అనర్హతా వేటువేయవచ్చనని డిప్యూటీ స్పీకర్ చెబుతున్నారు. అప్పుడైనా ఆ నిర్ణయం తీసుకుంటారో లేదో చెప్పడం కష్టం కానీ.. ఏ చర్యలు తీసుకోకుండా ఇలా.. జగన్ కించపరిచాడని.. అవమానించాడని మాట్లాడుతూ పోతే ఆయన ఇంకా మాట్లాడుతూనే ఉంటారు. ప్రజలు కూడా అలవాటు పడిపోతారు.

# అక్టోబర్ 30 నుండి నవంబర్ 1 వరకు శ్రీవారి త్రైమా

**లక్ష్యం న్యూస్ అక్టోబర్ 25.**
టీటీడీ ఆధ్వర్యంలో అక్టోబర్ 30వ తేది నుండి నవంబర్ 1వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండపంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం ఘనంగా జరుగనుంది.అక్టోబర్ 30, 31వ తేదీలలో మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు భజన మండళ్లతో నామ సంకీర్తన, సామూహిక భజన, ధార్మిక సందేశాలు, మహనీయులు మానవాళికి అందించిన ఉపదేశాలు తెలియజేస్తారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. నవంబర్ 1న ఉదయం 8.30 గంటలకు సామూహిక నామ సంకీర్తన, ఉదయం 9.30 గంటల నుండి స్వామిజీలు ధార్మిక సందేశం ఇవ్వనున్నారు.అక్టోబర్ 31వ తేదీ ఉదయం 4.30 గంటలకు అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేల సంఖ్యలో వచ్చే భజన మండలి సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ సప్తగిరీశుని చేరుకుంటారు.పూర్వం ఎందరో మహర్షులు, రాజర్షులు శ్రీ పురందరదాసులు, శ్రీ వ్యాసరాజయతీశ్వరులు, శ్రీమాన్ అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రి పర్వతాన్ని ఎక్కి అధిరోహించి ధన్యులయ్యారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే ఉన్నతాశయంతో మెట్లోత్సవ కార్యక్రమాన్ని దాస సాహిత్య ప్రాజెక్టు చేపట్టింది.

## సీఎం సహాయ నిధి నుండి ఎల్ ఓ సి ని అందజేసిన ప్రతిపాటి



**చిలకలూరిపేట అక్టోబర్ 25 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని సూదావారిపాలెం19వ వార్డ్ కి చెందిన సుంకర శ్రీజ కు చికిత్స కోసం సీఎం సహాయనిధి నుండిముందస్తు గా ఎల్ ఓ సి ని మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చిన ఆదుకునే ప్రభుత్వం అని, ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆదుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, షేక్ రఫ్ఫాని, పఠాన్ సమద్ ఖాన్, షేక్ అబ్దుల్ బాషా, తదితరుల పాల్గొన్నారు.

## మంతా తుఫాన్ కారణంగా సత్తెనపల్లి మండల లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి

**సత్తెనపల్లి,అక్టోబర్ 25(లక్ష్యం న్యూస్ ):**
మంతా తుఫాన్ కారణంగా మండల ఎంఆర్ఓ,ఎంపీడీఓ తెలియజేయునది ఏమనగా మంతా తుఫాన్ (బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం) కారణంగా రానున్న నాలుగు రోజులు( ది.26.10.2025 నుండి 29.10.2025)ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పల్నాడు జిల్లా కూడా ఆరంజ్ జోన్లో ఉన్నట్లు ప్రకటించబడినందున శ్రీయుత జిల్లా కలెక్టర్ పల్నాడు వారి ఆదేశములు మరియు భారత వాతావరణ శాఖ వారి హెచ్చరికలు అనుసరించి, సత్తెనపల్లి మండల పరిధిలోని పట్టణ మరియు గ్రామముల పరిధిలోని ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు, లోతట్టు ప్రాంతాలు, వాగులు, గుంటలు వర్షాలకు నిండి పొంగే అవకాశం ఉన్నందున అవేర్నెస్ కల్పించుట మరియు ఎలక్ట్రికల్ పోల్స్ కు వర్షం టైం లో తాకకుండా ఉండుట గ్రామ సచివాలయ సిబ్బంది ల ద్వారా అవేర్నెస్ కల్పించుట కావున మండలంలోని ప్రజలు అవసరమైతేనే తప్ప ఇల్లల్లో నుండి బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు తరలించుట ,సురక్షితముగా ఉండవలసిందిగా తెలియజేస్తున్నారు. తహసీల్దార్ వారి కార్యాలయము, సత్తెనపల్లి నందు మండల తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది. కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ నంబర్ 9618771624 ఏర్పాటు చేయడమైనది.

## శ్రీశైలం లో ఘనంగా నాగులచవితి





**లక్ష్యం న్యూస్ శ్రీశైలం:**
నాగులచవితిని పురస్కరించుకొని కొన్ని ప్రాంతాలలో శ్రావణమాసంలో ఆచరిస్తుండగా, మరికొన్ని చోట్ల కార్తీకమాసంలో ఆచరిస్తున్నారు.ఈ కారణంగా కార్తీక శుద్ధ చవితి అయిన శనివారం పలువురు భక్తులు శ్రీశైల క్షేత్రంలో ఆలయ ప్రాంగణంలోని నాగులకట్ట వద్ద నాగదేవతలను పూజించారు. వేకువజాము నుండి భక్తులు నాగులకట్ట వద్దకు చేరుకొని పత్తితో చేసిన వస్త్రం, యజ్ఞోపవీతం, పలురకాల పుష్పాలు మొదలైన వాటితో నాగమూర్తులను అలంకరించి పాలతో అభిషేకించారు. తరువాత నువ్వులపిండి, చలిమిడి, వడపప్పులను నివేదించారు. మన సంస్కృతిలో నాగసంప్రదాయానికి ఎంతో ప్రాముఖ్యం వుంది. అదేవిధంగా శ్రీశైలంలో కూడా పలుచోట్ల నాగవిగ్రహాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఆలయ ప్రాకారంపై పలుచోట్ల నాగశిల్పాలను దర్శించవచ్చు. ఈ నాగశిల్పాలలో తూర్పు ప్రాకారంపై గల ఆదిశేషుడు, దక్షిణవైపున గల నాగబంధశిల్పం ముఖ్యమైనవి.

## భారీ వర్షాల నేపథ్యం లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావుపేట అక్టోబర్ 25 (లక్ష్యం న్యూస్)::**
అక్టోబర్ 27 నుండి 29 తేదీ వరకూ భారీ వర్ష సూచనని వాతావరణ శాఖ ప్రకటించారని కలెక్టర్ పేర్కొన్నారు. 27, 28,29 తేదీలు చాలా ముఖ్యమని, 28 అర్ధరాత్రి, లేదా 29 తెల్లవారుజామున సమయం లో ఆంధ్రప్రదేశ్ లో మంతా తుఫాన్ తీరం దాటనున్నదని కలెక్టర్ అన్నారు. 4 రోజులు విస్తృతంగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున ముందస్తు చేపట్టవలసిన చర్యలు దృష్ట్యా అన్ని శాఖలు సమన్వయంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అధికారులు ముఖ్యంగా జలవనరులు, రెవిన్యూ, పోలీసు,రవాణా, మత్స్యశాఖ, పంచాయతీ రాజ్, రహదారులు భవనాలు, వ్యవసాయ తదితర శాఖల అధికారులు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్(08647-252999) ఏర్పాటు చేసాము అన్నారు .అలాగే మండల ,డివిజన్, స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచుకోవాలని, అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయాలన్నారు. జనరేటర్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో దండోరా వేసి ప్రజలకు అప్రమత్తం చేయాలని సూచించారు. నిత్యావసర సరుకుల పంపిణి పై ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆర్ అండ్ బి, ఈపిడిసిఎల్, వైద్య ఆరోగ్య, మత్స్య సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు అప్రమత్తం అవసరమన్నారు. ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను తుఫాన్ రిలీఫ్ కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలను ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, పాలిచ్చు తల్లులు, చిన్నారులు, వృద్ధులను, వైద్య సహాయం అత్యవసరంగా కావలసినవారిని ప్రత్యేక శ్రద్ధతో పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే ఎక్కడైనా రహదారులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగితే పునరుద్ధరణ పనులు తక్షణమే చేపట్టాలన్నారు. కచ్చా ఇళ్ళు, అంగన్వాడీలు, పాఠాశాల భవనాలు పై ప్రత్యేక దృష్టి సారించి సత్వరచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO